www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHI

ఆదివారం | 5-5-2024 | Rajamahendravaram | Vijayawada | Hyderabad | Mahaboobnagar | Tirupathi | Visakhapatnam | Ananthapuramu | Karimnagar | Tadepalligudem | Warangal | Guntur | Kurnool | Nellore | Srikakulam | Khammam | Kadapa | Ongole | Nallagonda | Nizamabad and Bengaluru | రాజమహేంద్రవరం సిటీ

నేడు తునిలో పవన్‌కల్యాణ్ సభ



తునిరూరల్, మే4: జనసేన అధినేత పవన్‌కల్యాణ్ ఆదివారం తుని రానున్నారు. తుని నియోజకవర్గ కూటమి టీడీపీ అభ్యర్థిని యనమల దివ్య జనసేన ఎంపీ అభ్యర్థి తంగెళ్ల ఉదయశ్రీనివాస్ తరపున ప్రచారంలో పాల్గొననున్నారు. చామవరం రోడ్డులో ఏర్పాటుచేసిన హెలిపాడ్ ప్రాంతానికి హెలికాప్టర్‌లో పవన్ మధ్యాహ్నం రెండు గంటలకు చేరుకోనున్నారు. చామవరం నుంచి ఎస్.అన్నవరం మీదుగా తుని పట్టణానికి పార్టీ శ్రేణులతో భారీ ర్యాలీతో చేరుకుంటారు. తునిలో కొత్తపేట, గవర్నమెంట్ ఏరియా ఆసుపత్రి, ఆంజనేయస్వామిగుడి, రైల్వేస్టేషన్ రూటు మీదుగా గొల్ల అప్పారావు సెంటర్‌కు చేరుకుంటారు. అక్కడ బహిరంగ సభలో పవన్‌కల్యాణ్ ప్రసంగిస్తారు. దీంతో నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జ్ మధువీరేష్, ఆ పార్టీ నాయకులు గణేష్, బోనం చినబాబు తదితరులు హెలిప్యాడ్ ప్రాంతాన్ని పరిశీలించారు.



భూమి మీదా..జగన్‌దా : మీ పాస్‌బుక్‌పై జగన్ బొమ్మా..

బాబుకు వర్మ విజయతిలకం..

కాకినాడ సభలో మాట్లాడుతున్న చంద్రబాబు

జన చంద్రం..

కాకినాడలో నీరాజనం



ప్రజాగళం సభలో చంద్రబాబు పక్కన నిలబడి మాట్లాడుతున్న కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి కొండబాబు, ఎంపీ అభ్యర్థి తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్

- ద్వారంపూడి జగన్‌రెడ్డి బినామీ
- కాకినాడను అక్రమాలకు కేంద్రంగా మార్చారు..
- మరొక పులివెందుల్లా చేయాలని చూస్తున్నారు..
- పవన్ కాలిగోటికి ద్వారంపూడి సరిపోడు..
- అలాంటి వాడిని చిత్తుగా ఓడించాలి
- బహిరంగ సభలో చంద్రబాబు పిలుపు

కలెక్టరేట్ (కాకినాడ), మే 4 : కాకినాడ సాగరతీరం జనచంద్రమైంది.. టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబును చూసేందుకు వచ్చిన జనంతో నగరం పసుపుమయంగా మారింది. కాకినాడ జగన్నాథపురం అన్నమ్మ ఘాటీ సెంటర్ నుంచి నరసింహరోడ్, ఎన్టీఆర్ బ్రిడ్జి, సినిమారోడ్ మీదుగా సంతచెరువు సెంటర్ ప్రజాగళం బహిరంగ సభ ప్రదేశం వరకు రోడ్‌షో ఉత్సాహంగా కొనసాగింది. రోడ్‌షోలో ఎక్కడికక్కడ జనాలు బారులు తీసి పసుపు జెండాలతో చంద్రబాబుకు స్వాగతం పలికారు. తప్పెటగుళ్ళు, కోలాటాలు, తీన్‌మార్ డాన్స్‌లతో హోరెత్తించారు.అనంతరం కాకినాడ సంతచెరువు సెంటర్‌లో శనివారం జరిగిన ప్రజాగళం సభలో ఆయన మాట్లాడారు. కాకినాడ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి జగన్‌రెడ్డి బినామీ అని చంద్రబాబునాయుడు అన్నారు. ద్వారంపూడి దొంగ అయితే జగన్‌రెడ్డి గజ దొంగ అని ధ్వజమెత్తారు.వీరిద్దరూ కాకినాడ నగరాన్ని గంజాయి కేంద్రంగా, డ్రగ్స్ కేపిటల్‌గా, దొంగ బియ్యం రవాణా చేసే కేంద్రంగా తయారుచేశారని విమర్శించారు. అలాంటి ద్వారంపూడిని ఎన్నికల్లో జనం చిత్తుచిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. భూమి రికార్డులుంటేనే మార్చేసి భూములు కబ్జా చేసి ఇక్కడ ఎమ్మెల్యే ఇక ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ అమల్లో ఉంటే కబ్జాలకు అడ్డే ఉండదని విమర్శించారు. ఎస్ఈజడ్‌లో 8700 ఎకరాలు కూడా చేతులు మారాయన్నారు. పరిశ్రమలు వస్తాయని ఎస్ఈజడ్ ద్వారా భూములు సేకరిస్తే వాటిని తరిమేసి ఎస్ఈజడ్‌ను సైతం లాగేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాకినాడలో వందకోట్ల రూపాయిల విలువైన భూదాన యజ్ఞం బోర్డు భూములను కాజేసేందుకు ద్వారంపూడి యత్నించారని ఆరోపించారు. జిల్లాలో పెద్దాపురం, జగ్గంపేట, అనపర్తి నియోజకవర్గాల్లో కోట్లాది రూపాయిల విలువైన గ్రానైట్ కొండలను తవ్వి అక్రమార్జన చేశారని విమర్శించారు. ఆఖరికి కాకినాడలో సీబీసీఎన్‌సీ ఆస్తులను సైతం కబ్జా చేసేందుకు యత్నిస్తున్నారని ధ్వజమెత్తారు. 26 వేల మంది ఖాతాదారులకు కుచ్చుటోపీ పెట్టిన జయలక్ష్మీ కోఆపరేటివ్ బ్యాంకు అక్రమాలకు అండగా నిలిచి ద్వారంపూడి లబ్ధిపొందారని ఆరోపించారు. ప్రశాంత నగరంగా పేరొందిన కాకినాడను మరొక పులివెందుల్లా తయారు చేసేందుకు వీరు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. ఇలాంటి వైసీపీ రౌడీలకు ఓటువేయకుండా తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. దొంగగా పేరుగాంచిన ద్వారంపూడికి పవన్‌కల్యాణ్‌కు సవాల్‌చేసే స్థాయి ఎక్కడ ఉందని ప్రశ్నించారు. పవన్‌కల్యాణ్ కాలిగోటికి ద్వారంపూడి సరిపోడని విమర్శించారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత అవసరమైతే కాకినాడ నగరంలో టెక్నాలజీ టవర్‌ను నిర్మిస్తామని హామీ ఇచ్చారు. సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు కాకినాడలోనే ఉండి అమెరికా, ఆస్ట్రేలియా వంటి దేశాల్లో ఉద్యోగాలు చేసే విధంగా అభివృద్ధి చేస్తామన్నారు. మత్స్యకారుల పాలిట పెనుశాపంగా తయారైన 217 జీవోను రద్దు చేసి.. మత్స్యకారులను అన్ని విధాలుగా ఆదుకుంటామన్నారు. జిల్లాలో అన్ని స్థానాల్లో గెలుస్తామని, పిఠాపురంలో వర్మ బాగా పనిచేస్తున్నారని చంద్రబాబు కితాబిచ్చారు. కాకినాడ పార్లమెంట్ ఈవీఎంలో నెంబరు 9పై ఉన్న గాజుగ్లాసు గుర్తుపై ఓటు వేసి కాకినాడ ఎంపీ అభ్యర్థి తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, కాకినాడ అసెంబ్లీకి ఈవీఎంలో 4వ అంకెపై ఉన్న సైకిల్ గుర్తుపై ఓటు వేసి బీసీ నాయకుడు వనమాడి కొండబాబును గెలిపించాలని కోరారు.టీడీపీ నాయకుడు పిఠాపురం వర్మ చంద్రబాబుకు గంధంతో కూడిన మాలను మెడలో వేశారు. కుంకుమ బొట్టుగా పెట్టి విజయం తమదేనని ప్రకటించారు.

అడుగడుగునా నీరాజనం

కాకినాడ రూరల్, మే 4: కాకినాడ రూరల్ నియోజకవర్గం కరప మండలం నడకుదురులోని హెలిపాడ్ వద్ద దిగి రోడ్డు మార్గాన రూరల్ మండలం తూరంగికి సాయంత్రం 6.10 గంటలకు టీడీపీ అధినేత చంద్రబాబు చేరుకున్నారు. ఆయనకు కాకినాడ రూరల్ కూటమి అభ్యర్థి పంతం నానాజీ ఘనస్వాగతం పలికారు. హెలిపాడ్ వద్దకు మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి, కోఆర్డినేటర్ పిల్లి సత్తిబాబు, కోకోఆర్డినేటర్ కటకంశెట్టి ప్రభాకర్, టీడీపీ జిల్లా ప్రధానకార్యదర్శి పెంకే శ్రీనివాసబాబా, నురుకుర్తి వెంకటేశ్వరరావు, చప్పిడి వెంకటేశ్వరరావు, వీవై దాస్, చిక్కాల రామచంద్రరావు చేరుకోగా అక్కడే కాసేపు చంద్రబాబు వారందరితో మాట్లాడారు. అనంతరం పి.గన్నవరానికి చెందిన కొంతమంది వైసీపీ నాయకులు మాజీ జడ్పీ చైర్మన్ నామన రాంబాబు ద్వారా చంద్రబాబు సమక్షంలో టీడీపీ చేరారు. తదుపరి ప్రచార వాహనంలో తూరంగికి చేరుకోగా భారీ గజమాలతో స్వాగతం పలికి సైకిల్ ర్యాలీతో చంద్రబాబును ఆహ్వానించారు. కాకినాడ సిటీ అభ్యర్థి వనమాడి కొండబాబు రెండు రోజులుగా చంద్రబాబు పర్యటనే విజయవంతంపై పార్టీశ్రేణులను సమాయత్తం చేశారు.నగరంలోని పలు ప్రాంతాల నుంచి చంద్రబాబు రోడ్‌షో చూసేందుకు తరలివచ్చారు. సినిమా రోడ్ తిలక్‌స్ట్రీట్ సెంటర్ వద్ద చంద్రబాబుకు స్వాగతం పలుకుతూ క్రేన్ సాయంతో గజమాల వేశారు. పది వేల మంది జనాలు తరలి రావడంతో చంద్రబాబు రోడ్‌షో విజయవంతంగా సాగింది.







అభిమాన సాగరం : విక్టరీ సింబల్ చూపుతున్న మహిళ.. ఆనందంగా చూస్తున్న మహిళలు.. పువ్వులతో అభిమాని..



మీ పథకాలు సూపర్ : పథకాల పోస్టర్లతో మహిళలు



నువ్వు రావాలయ్యా : కాకినాడ చంద్రబాబు రోడ్ షోలో అభిమానం



వేమగిరి సమీపంలో ఎన్‌హెచ్ పక్కన ప్రధాని సభ కోసం చేస్తున్న ఏర్పాట్లు

రేపు ప్రధాని మోదీ రాక

- రాజమహేంద్రవరం శివారు వేమగిరిలో విజయశంఖారావం
- ఎన్నికల సభకు హాజరుకానున్న చంద్రబాబు, పవన్, పురందేశ్వరి
- హైవే వద్ద టీడీపీ మహానాడు జరిగిన ప్రాంతంలోనే ఏర్పాట్లు...
- గోదావరి జిల్లాల నుంచి 2 లక్షల మంది వస్తారని అంచనా
- ఎస్‌పీజీ సూచనల ప్రకారం భద్రతా ఏర్పాట్లు.. ట్రాఫిక్ మళ్లింపు

రాజమహేంద్రవరం, మే 4 (ఆంధ్రజ్యోతి): ప్రధానమంత్రి నరేంద్రమోదీ సోమవారం రాజమహేంద్రవరం రానున్నారు. కూటమి భాగస్వాములుగా ఉన్న టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు, జనసేన అధి నేత పవన్‌కల్యాణ్ కూడా రానున్నారు. రాజమండ్రి ఎంపీ అభ్యర్థిగా బరిలో నిలిచిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి హాజరవుతారు. విజయ శంఖారావం పేరుతో నిర్వహించే ఈ సభ ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. అడిషనల్ డీజీ అతుల్‌సింగ్ ఆధ్వర్యంలో పోలీసు భద్రతా ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఎస్‌పీజీ అధికారుల సూచనల మేరకు సభ వద్ద భద్రతాపరమైన చర్యలు చేపట్టారు. ఆదివారం ఉదయానికి మొత్తం సభ ప్రాంగమంతా ఎస్‌పీజీకి అప్పగించాలనే ఆదేశాలు ఉండడంతో చకచకా ఏర్పాట్లు చేస్తున్నారు. ఏలూరు రేంజ్ ఐజీ జీవీజీ అశోక్‌కుమార్, తూర్పుగోదావరి ఎస్పీ జగదీశ్ భద్రతా ఏర్పాట్లను చూస్తున్నారు. నలుగురు అడిషనల్ ఎస్పీలు, 8 మంది డీఎస్పీలతోసహా మొత్తం 2,347 మంది పోలీస్ సిబ్బందిని ప్రధాని బందోబస్తుకు వినియోగిస్తున్నారు. ఇప్పటికే కేంద్ర బలగాలు కూడా మోహరించాయి. ఎక్కడికక్కడ చెక్‌పోస్టులను ఏర్పాటుచేసి వాహన తనిఖీలను ముమ్మరం చేశారు. ట్రాఫిక్ మళ్లింపును గమనించుకుంటూ వాహనదారులు పోలీసులకు సహకరించాలని ఎస్పీ జగదీశ్ సూచించారు. 6వ తేదీన ఉదయం 6గంటల నుంచి ట్రాఫిక్ ఆంక్షలు అమలులోకి వస్తాయన్నారు. అలాగే ప్రధాని మోదీ కాన్వాయ్ వెళ్లే మార్గాన్ని కొత్తగా ఏర్పాటుచేస్తున్నారు. హెలిపాడ్‌లో నేతలు కాన్వాయ్‌లో జాతీయ రహదారి మీదుగా మంతెన సత్యనారాయణరాజు ఆశ్రమానికి వెళ్లే రోడ్డుకు చేరుకుంటారు. ఈ మార్గంలో ఇబ్బందిలేకుండా ఇప్పటికే జాతీయ రహదారిపై డివైడర్‌ని తొలగించారు. సభా స్థలికి చేరుకోవడానికి ఓ ప్రైవేటు వ్యక్తి పొలంలో రహదారిని ఏర్పాటుచేస్తున్నారు. ఈ మార్గంలో కాన్వాయ్ సభా ప్రాంగణానికి చేరుకుంటుంది. ఇక హోరుగాలి, వాన వచ్చినా కూడా చెక్కుచెదరని విధంగా సభా ప్రాంగణం ఏర్పాటుచేశారు. వేదిక ముందు 50 వేల మంది, ప్రాంగణంలో మరో 50 వేల ముందు కూర్చోవడానికి కుర్చీలు వేశారు. మొత్తం రెండు లక్షల మంది హాజరవుతారని అంచనా. బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి ఇక్కడ ఎంపీ బరిలో ఉండగా, నర్సాపురం లోక్‌సభలో కూటమి తరపున బీజేపీ అభ్యర్థి భూపతిరాజు వర్మ పోటీ చేస్తున్నారు. అనపర్తిలో నల్లమిల్లి రామకృష్ణారెడ్డి బీజేపీ అభ్యర్థిగా రంగంలో ఉన్నారు. వీరితోపాటు టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థుల గెలుపుకోసం ప్రధాని మోదీ ఇక్కడకు వస్తున్నారు. గోదావరి జిల్లాల పరిధిలో సభ కోసం జనం తరలి రానున్నారు. గత ఏడాది వేమగిరిలో టీడీపీ మహానాడు నిర్వహించిన బహిరంగ సభ ప్రాంతంలోనే ఈ ఏర్పాట్లు చేస్తున్నారు. కాగా ప్రధాని పాల్గొనే సభ వేదికపై మొత్తం 44 మంది ఆశీనులయ్యేటట్టు ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రధానమంత్రి మోదీ, టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్‌కల్యాణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలుతోపాటు, కాకినాడ, అమలాపురం, నర్సాపురం, ఏలూరు పార్లమెంట్ కూటమి అభ్యర్థులతోపాటు టీడీపీ, జనసేన, బీజేపీ ముఖ్య నేతలకు కూడా అవకాశం ఉందని బీజేపీ ప్రోగ్రామ్ ఇన్‌చార్జి కాశీ విశ్వనాథ్‌రాజు తెలిపారు.

● ప్రధానమంత్రి రాక ఇలా..

ప్రధాని మోదీ ఛత్తీస్‌గఢ్ నుంచి ప్రత్యేక విమానంలో సోమవారం మధ్యాహ్నం 2.55 గంటలకు మధురపూడి విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడ నుంచి హెలికాప్టర్‌లో సభాస్థలికి చేరుకుంటారు. 3.30 గంటలకు సభావేదిక మీదకు వస్తారు. 4.30 గంటలకు ఆయన ప్రసంగం ముగిస్తారు. ఆయన కోసం ప్రత్యేకంగా గ్రీన్‌రూమ్‌తోపాటు పలు సౌకర్యాలు ఏర్పాటుచేస్తున్నారు. ప్రధాని పయనించే హెలికాప్టర్ శనివారం సాయంకాలం ట్రయల్ రన్ వేసింది.



మీడియా కేంద్రంలో ఎగ్జిబిషన్‌ను పరిశీలిస్తున్న ఎన్నికల పరిశీలకుడు రాజేశ్వర్ గోయల్

ఎంసీఎంసీ పనితీరు భేష్

అమలాపురం టౌన్, మే 4: ప్రజాస్వామ్య పరిరక్షణలో ప్రసార మాధ్యమాల పాత్ర అత్యంత కీలకమని జిల్లా సాధారణ ఎన్నికల పరిశీలకుడు రాజేశ్వర్ గోయల్ పేర్కొన్నారు. ఓటర్లకు హక్కులు, బాధ్యతలను మీడియా గుర్తు చేస్తూ ఉండాలన్నారు. కలెక్టరేట్‌లోని మీడియా సర్టిఫికేషన్ కో-ఆర్డినేషన్, మీడియా సెంటర్‌ను శనివారం ఆయన సందర్శించారు. చెల్లింపు వార్తలు, ప్రసార మాధ్యమాలపై నిఘా వ్యవస్థ పనితీరును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు మీడియా సహకారంతో ముందుకు సాగాలన్నారు. చెల్లింపు వార్తలపై కమిటీ పర్యవేక్షణ తీరు పట్లసంతృప్తి వ్యక్తం చేశారు. ఉల్లంఘనలను గుర్తించి ఎప్పటికప్పుడు జిల్లా ఎన్నికల అధికారి సంబంధిత రాజకీయ పార్టీల అభ్యర్థులకు నోటీసులు జారీచేస్తూ తీసుకుంటున్న చర్యలు భేష్‌గా ఉన్నాయన్నారు. ఎన్నికల నిర్వహణ సమాచారాన్ని ప్రదర్శనగా ఉంచడం పట్ల సిబ్బందిని అభినందించారు. ఎంసీఎంసీ కన్వీనర్ కె.లక్ష్మీనారాయణ పలు మీడియా అంశాలను రాజకీయ పరిశీలకుని దృష్టికి తీసుకువచ్చారు. క్షేత్రాధికారి పి.శ్రీరామమూర్తి, ఎల్‌డీఎం కె.శ్యామ్‌బాబు పాల్గొన్నారు.

కూటమితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

లంక గ్రామాల సమస్యల పరిష్కారానికి కృషి: మండపేట అసెంబ్లీ కూటమి అభ్యర్థి వేగుళ్ల జోగేశ్వరరావు

కపిలేశ్వరపురం, మే 4: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని మండపేట అసెంబ్లీ నియోజకవర్గ కూటమి అభ్యర్థి వేగుళ్ల జోగేశ్వరరావు అన్నారు. శనివారం ఆయన జనసేన ఇన్‌చార్జి వేగుళ్ల లీలాకృష్ణతో కలిసి మండలంలోని నారాయణలంక, అద్దంకివారిలంకల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వారికి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. మహిళలు హారతులిచ్చి తిలకం దిద్దారు. ఈ సందర్భంగా లీలాకృష్ణ మాట్లాడుతూ వైసీపీ అభ్యర్థి తోట త్రిమూర్తులుకు లంక గ్రామాల ప్రజలంటే లెక్కలేదన్నారు. తాతపూడి వద్ద పెరుగులంకలో ఇసుక, మట్టి దోచుకుని కోట్లు సంపాదించి లంక వాసులకు తీవ్ర అన్యాయం చేశారని ఆరోపించారు. కుల రాజకీయాలతో పబ్బం గడుపుకోవాలని చూస్తున్నారన్నారు. అలాంటి వ్యక్తిని ఈ ఎన్నికల్లో చిత్తుచిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. టీడీపీ హయాంలో లంక గ్రామాల్లో చేసిన అభివృద్ధిని జోగేశ్వరరావు వివరించారు. లంక గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి, అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తామన్నారు. తోట త్రిమూర్తులు వచ్చాక ప్రశాంతంగా ఉండే మండపేట నియోజకవర్గంలో కులాల మధ్య గొడవలు, సెటిల్మెంట్లు, దందాలు, గంజాయి బ్యాచ్‌లు పెరిగిపోయాయని వేగుళ్ల ఆరోపించారు. ఓటమి భయం పట్టుకుని ఆయన ఏమి మాట్లాడుతున్నారో తెలియట్లేదన్నారు. ఇది విజయోత్సవ ర్యాలీలా ఉందన్నారు. లంక గ్రామాల్లో గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రజా స్పందన రావడంతో గెలుపు ఖాయమన్నారు. మీ అందరి దీవెనలు, ఆశీస్సులతో మూడుసార్లు గెలుపొందానన్నారు. ఈ నెల 13న జరిగే పోలింగ్‌లో సైకిల్ గుర్తుపై ఓటేసి మండపేట ఎమ్మెల్యేగా తనను, అమలాపురం ఎంపీగా గంటా హరీష్‌మాధుర్‌ను అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రచారంలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, లంక గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

మండపేట: మండపేట అసెంబ్లీ కూటమి అభ్యర్థి వేగుళ్ల జోగేశ్వరరావు కుమార్తెలు సాయిమణిమంజరి, సాయిసుమన శుక్రవారం ఏడిదలో ఎన్నికల ప్రచారం చేశారు. వేగుళ్ల సోదరుడు కోడలు లక్ష్మీశిల్ప ఏడిద సావరంలో ప్రచారం నిర్వహించారు. వారు మహిళలతో కలిసి కూటమి మేనిఫెస్టోలోని పథకాలను వివరించి ఓట్లు అభ్యర్థించారు. వేగుళ్ల అల్లుడు వల్లూరి సాయికుమార్‌బాబు పట్టణంలోని 11వ వార్డులో కౌన్సిలర్ కొవ్వాడ బేబీ, స్థానిక కూటమి నేతలతో కలిసి ప్రచారం చేశారు. పట్టణంలో వేగుళ్ల సోదరుడి కుమారుడు వేగుళ్ల అజయ్‌బాబు, మున్సిపల్ మాజీ చైర్మన్ చుండ్రు శ్రీవర ప్రకాష్ ప్రచారం చేశారు. సైకిల్ గుర్తుపై ఓటు వేసి మండపేట ఎమ్మెల్యేగా వేగుళ్ల జోగేశ్వరరావును, అమలాపురం ఎంపీగా గంటి హరీష్‌మాధుర్‌ను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ప్రచారంలో టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



మండపేట మండలం ఏడిదలో ప్రచారం చేస్తున్న వేగుళ్ల జోగేశ్వరరావు కుమార్తె సాయిసుమన



వేగుళ్ల జోగేశ్వరరావుకు స్వాగతం పలుకుతున్న కపిలేశ్వరపురం మండలం అద్దంకివారిలంక గ్రామస్తులు



మండపేటలో ప్రచారం చేస్తున్న సాయికుమార్‌బాబు

బంగారు కోనసీమగా తీర్చిదిద్దుతా

అమలాపురం లోక్‌సభ కూటమి అభ్యర్థి గంటి హరీష్‌మాధుర్



లోక్‌సభ దివంగత స్పీకర్ జీఎంసీ బాలయోగి వారసుడిగా ఎక్కడికి వెళ్లినా ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. బంగారు కోనసీమగా తీర్చిదిద్దాలన్న ఆయన ఆశయాన్ని పూర్తి చేయడమే నా సంకల్పం. చంద్రబాబు మాదిరిగానే విజనరీ కలిగిన నాయకుడిగా బాలయోగి కోనసీమ రూపురేఖలను మార్పు చేసేలా భవిష్యత్తు ప్రణాళికలను ఆనాడే రచించారు. యానాం-ఎదుర్లంక వారధితో పాటు జిల్లాలో ప్రధానమైన వరి, కొబ్బరి, వాణిజ్య పంటలతో పాటు ఆక్వా ఉత్పత్తుల రవాణా, ప్రజా రవాణాకు రైల్వే లైన్ నిర్మాణం ఆవశ్యకతను గుర్తించి పనులు ప్రారంభించారు. దశాబ్దాలు గడిచినా రైల్వే లైన్ పూర్తి కాలేదు. ఈసారి ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి రాగానే కోనసీమ రైల్వేలైన్ నిర్మాణ పనులు పూర్తి చేస్తా. తీర ప్రాంత లంక గ్రామాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, నదీకోత నివారణకు చర్యలు తీసుకుంటా. కోనసీమ కొబ్బరికి పూర్వ వైభవం తీసుకురావడంతో పాటు రాష్ట్రంలోనే అత్యధికంగా తీర ప్రాంత విస్తీర్ణం ఉన్న జిల్లాను టెంపుల్ టూరిజం పేరిట పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తా. టీడీపీతో పాటు జనసేన, బీజేపీ శ్రేణులు ఎంతో సహకారం అందిస్తున్నాయి. కూటమి మేనిఫెస్టోకు ప్రజల నుంచి విశేష స్పందన వస్తోందంటున్న

అమలాపురం లోక్‌సభ కూటమి అభ్యర్థి హరీష్‌మాధుర్‌తో 'ఆంధ్రజ్యోతి' ప్రత్యేక ఇంటర్వ్యూ... 3లో

జన కేతనం
ఆంధ్రజ్యోతి
ఉమ్మడి
తూర్పుగోదావరి జిల్లా

వృద్ధులు, వికలాంగుల కోసం ఎన్నికల సంఘం కొత్త సదుపాయం

ఓట్ ఫ్రమ్ హోమ్..

పెద్దాపురం, మే 4 : ఓట్ ఫ్రమ్ హోమ్ మీరు వినే ఉంటారు. గత కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో కేంద్ర ఎన్నికల సంఘం దీనిని ప్రవేశపెట్టింది. గత సంవత్సరం తెలంగాణలో కూడా హోమ్ ఓటింగ్ నిర్వహించారు. ఈనెల 13న ఎన్నికలు జరగబోతున్నాయి. అందువల్ల ఈనెల 6 నుంచి 8 లోపు ముగించాలని ఎన్నికల అధికారులు ఆదేశాలు జారీచేశారు.

హోమ్ ఓటింగ్ అంటే..

హోమ్ ఓటింగ్ అంటే ఇంటి నుంచే ఓటు వేయడం. 80 ఏళ్ల దాటిన వారు, దివ్యాంగులు ఇంటి నుంచే బ్యాలెట్ విధానంలో ఓటు వేయవచ్చు. దివ్యాంగుల్లో 40 శాతం వైకల్యం ఉన్నవారు ఈ సదుపాయం పొందవచ్చు. ఈ విధానంలో వేసే ఓటు బ్యాలెట్ బాక్సుల్లో ఉంటుంది. జూన్ 4న కౌంటింగ్ రోజు ఈ ఓట్లను కూడా లెక్కిస్తారు.

అర్హులు వీరే...

ఓట్ ఫ్రమ్ హోమ్‌కు ముందుగా 12 డి ఫారమ్‌ను సమర్పించాలి. ఈ ఫారం సమర్పించినవారు మాత్రమే ఇలా ఓటు వేయడానికి అనుమతి ఉంటుంది. దరఖాస్తు చేసుకున్నవారి ఇంటికే ఎన్నికల సిబ్బంది వస్తారు. వచ్చే ముందు సమాచారం ఇస్తారు. ఆ రోజున ఓటు వేయాలనుకునేవారు అందుబాటులో ఉండాలి. ఎన్నికల సిబ్బంది తమతో బ్యాలెట్ బాక్సును తీసుకువస్తారు. అందులో ఓటు వేయవచ్చు. ఓటు ఎవరికి వేశామన్నది ఇతరులకు తెలిసే అవకాశం ఉండదు. మన ఇంటికి గెజిటెడ్ ఆఫీసర్, అసిస్టెంట్ అధికారులు, సెక్యూరిటీ సిబ్బంది వస్తారు. ఈ టీమ్ వచ్చినప్పుడు మీరు ఇంట్లో లేకపోతే, మరో రోజు కూడా ఇంటికి వస్తారు. అయినప్పటికీ మొదటిసారి వచ్చినప్పుడే ఓటు వేసేలా ప్లాన్ చేసుకోవడం మంచిది.

అతని ఫోన్ కోసం వెయిటింగ్



ఉప్పలగుప్తం, మే 4: కోనసీమలో ఎన్నికల బెట్టింగ్ రాయుళ్లంతా ఇప్పుడు అతని ఫోన్‌కాల్ కోసం వెయిటింగ్‌లో ఉన్నారు. సిద్ధమేనా అని రెచ్చగొట్టిన అతని ఫోన్ కోసం ఎంతో ఆత్రంగా ఎదురు చూస్తున్నారు. ఇంతకీ అసలు కథ ఏమిటంటారా?? 2019 సార్వత్రిక ఎన్నికల్లో రాయలసీమకు చెందిన ఒక వ్యక్తి జగన్ ముఖ్యమంత్రి పీఠమెక్కుతారని రూ.50లక్షలు బెట్టింగ్ అంటూ ఇతర పార్టీల్లోని ఎక్కువ మందికి ఫోన్లు చేశాడు. దానికి టీడీపీలోని పలువురు యువకులు స్పందించారు. బెట్టింగ్‌లో పాల్గొని పరాజయం పాలయ్యారు. ఈ ఎన్నికల్లోనూ సీన్ రిపీటయ్యింది. పది రోజుల క్రితం అదే వ్యక్తి నుంచి బెట్టింగ్‌కు సిద్ధమా అంటూ ఫోన్ కాల్స్ వచ్చాయి. జగన్ ఓటమి ఖాయమంటూ పందెం కాసేందుకు యువకులు రెడీ అయ్యారు. గతంలో మాదిరిగానే తమ అంగీకారాన్ని ఫోన్లో తెలిపారు. పందెం ఓకే చేసుకునేందుకు ఎంతో ఆత్రంగా ఎదురు చూస్తున్నారు. అయితే అవతలి వ్యక్తి నుంచి స్పందన లేకపోవడంతో అతనికి పరిస్థితి అర్థమై ఉంటుందని కూటమిలోని యువకులు గుసగుసలాడుకుంటున్నారు. ఇప్పుడీ బెట్టింగ్ వ్యవహారం వైరల్ కావడంతో వైసీపీ శ్రేణుల్లో నిరుత్సాహం చోటు చేసుకుందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.

'రంప' అభ్యర్థులకు

ఎన్నిక(ల)ష్టాలో

(రంపచోడవరం): రంపచోడవరం మన్యం నియోజకవర్గ అభ్యర్థులకు ఇక్కడి భౌగోళిక పరిస్థితులు భారంగా మారాయి. రాష్ట్రంలో అత్యధిక విస్తీర్ణంతో ఈ నియోజకవర్గం 6,430 చ.కిలో మీటర్లలో విస్తరించింది. 11 మండలాలు, 832 గ్రామాలుగా ఈ నియోజకవర్గం ఉంది. అల్లూరి సీతారామరాజు జిల్లా 12,253 చదరపు కిలోమీటర్లలో విస్తరించి ఉండగా, అందులో ఉన్న పాడేరు, అరకు వ్యాలీ, రంపచోడవరం అసెంబ్లీ సెగ్మెంట్లు ఉన్నాయి. వాటిలో ఒక్క రంపచోడవరం నియోజకవర్గమే 6,430 చ.కి.మీటర్లలో విస్తరించగా, తక్కిన పాడేరు, అరకు వ్యాలీ సెగ్మెంట్లు రెండూ కలిపి 5,823 చ.కి.మీటర్లలో విస్తరించి ఉన్నాయి. రంపచోడవరం నియోజకవర్గంలోని ప్రధాన పార్టీల అభ్యర్థులకు ఈ పరిస్థితులు అత్యంత భారంగా పరిణమించాయి. ఆయా అభ్యర్థులు ఈ నియోజకవర్గం మొత్తాన్ని చుట్టి రావాలంటే ఏడాది కాలమే పడుతుంది. కనీసం నియోజకవర్గంలోని మొత్తం 186 పంచాయతీలను కూడా పర్యటించలేని పరిస్థితులు ఉన్నాయి. దీంతో ఇక్కడి అభ్యర్థులు రోడ్ షోలతోనూ, ర్యాలీలతోనే సరిపెట్టుకుంటున్నారు. ఇవి కూడా చాలా వరకూ మండల కేంద్రాలు, సమీపంలోని పంచాయతీల కేంద్రాలను దాటి అభ్యర్థులు వెళ్లలేని పరిస్థితి. ముఖ్యంగా తెలుగుదేశం, వైసీపీ అభ్యర్థుల కంటే, సీపీఎం అభ్యర్థి పర్యటించిన ప్రాంతాలే ఎక్కువగా ఉన్నాయి. దీంతో ఆయా మండలాల నాయకులపైనే ఆయా పార్టీలు ఆధారపడి ప్రచారాన్ని సాగిస్తున్నాయి.



కత్తి వేలాడుతోంది..!



ఉద్యోగులు నిబంధనలు అతిక్రమిస్తే వేటే

మండపేట, మే 4: ఎన్నికల కోడ్ అమలులో ఉంది. చాలా నిబంధనలు కూడా అమలులోకి వచ్చాయి. ముఖ్యంగా ప్రభుత్వ ఉద్యోగులపై పూర్తి నిఘా ఉంటుంది. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే ఎన్నికల సంఘం వారిపై కఠినమైన చర్యలు తీసుకునేందుకు వెనుకాడదు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి పకడ్బందీగా అమలు చేయటంలో భాగంగా ప్రతి నియోజకవర్గంలో ఎన్నికల సంఘం కట్టుదిట్టమైన ఏర్పాట్లను చేసింది. వీడియో సర్వెలెన్స్, స్టాటిస్టికల్ సర్వెలెన్స్ బృందాలను ఏర్పాటు చేశారు. రాజకీయ పార్టీల ప్రచార సమయంలో వీడియో రికార్డింగ్ చేయిస్తుంది. అలా చేసిన రికార్డింగ్‌ను పరిశీలన బృందం అధికారులు వీక్షిస్తుంటారు. ఎవరైనా ప్రభుత్వ అధికారులు సిబ్బంది ప్రచారంలో పాల్గొన్నట్టు గమనిస్తే ఎన్నికల సంఘానికి నివేదిస్తారు. ఎన్నికల సంఘం ఆదేశాలతో సంబంధిత ఉద్యోగిపై వేటు వేయటం లేదా శాఖాపరమైన చర్యలు తీసుకుంటారు. అదే విధంగా సామాజిక మాధ్యమాలలో సైతం మీడియా మానిటరింగ్ బృందం ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతోంది. పార్టీలకు అనుకులంగా లేక ప్రతికూలంగా పోస్టులు పెట్టినా ఎన్నికల సంఘం చర్యలకు బాధ్యులు కావాల్సి వస్తుంది. ఉద్యోగులు ఏ రాజకీయ పార్టీకి కొమ్ముకాస్తున్నట్టు ఆరోపణలు ఉండి ఆధారాలు లభిస్తే అలాంటి వారిపై చర్యలు తప్పవు. కేవలం ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగులు తమకు కేటాయించిన బాధ్యతలు మినహాయించి హద్దులు దాటితే అలాంటివారిపై వేటు పడక తప్పదు.

ప్రభుత్వ ఉద్యోగులు పార్టీ ప్రచారాల్లో పాల్గొనరాదు. పార్టీల కండువాలు కప్పుకోవటం నిషేధం, సామాజిక మాధ్యమాల్లో పార్టీలకు అనుకూలంగా పోస్టులు పెట్టకూడదు. ఓటర్లను ప్రభావితం చేసేలా ఫలానా పార్టీకి ఓటు వేయాలనే సూచనలు చేయకుడదు. పార్టీల ఎన్నికల ప్రచార సభల్లో ఉద్యోగులెవరు పాల్గొనరాదు. ఓటర్లను ప్రభావితం చేసేలా ఎలాంటి పనులు చేపట్టకూడదు. ఆధారాలు లభిస్తే చర్యలు తప్పవు. ఎన్నికల వేళ ఉద్యోగులకు కేటాయించిన విధుల్లో తప్ప వేరే వాటిలో వేలుపెడితే అలాంటి వారిపై చర్యలు తప్పవు.

88 ఏళ్ల వయసులోనూ ప్రచారం



ప్రచారం నిర్వహిస్తున్న కేతా మాణిక్యం

కె.గంగవరం, మే 4: మండుటెండను, వృద్ధాప్యాన్ని లెక్కచేయకుండా తన అభిమానాన్ని చాటుకుంటూ గోదావరి దాటి వచ్చి రామచంద్రపురం అసెంబ్లీ కూటమి అభ్యర్థి సుభాష్ విజయానికి ప్రచారం చేస్తుందో వృద్ధురాలు. అమలాపురానికి చెందిన 88ఏళ్ల కేతా మాణిక్యం రామచంద్రపురం కూటమి అభ్యర్థి వాసంశెట్టి సుభాష్‌కు వీరాభిమాని. ఎప్పుడో ఆమె కుటుంబానికి చేసిన మేలును గుర్తుంచుకుని ఇప్పుడు తన అభిమానాన్ని చాటుకోవడానికి వృద్ధాప్యాన్ని, మండుటెండను పక్కనపెట్టింది. గోదావరి దాటుకుని వచ్చి కోటిపల్లి గ్రామంలో ఇంటింటికి తిరిగి సుభాష్‌ను గెలిపించాలని ఓట్లు అభ్యర్థించింది. ఈవయస్సులో, ఈ ఎండల్లో వృద్ధురాలు చేస్తున్న ప్రచారాన్ని చూసిన ప్రజలు ఆశ్చర్యపోతున్నారు.

వ్యవసాయ పనుల ఎఫెక్ట్

రైతులు, వ్యవసాయ కూలీల కోసం సాయంత్రం వరకు అభ్యర్థుల నిరీక్షణ



మండపేట మండలంలో కోతలు కోస్తున్న వ్యవసాయ కూలీలు

మండపేట, మే 4: ఈనెల 13న జరిగే సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి ప్రచారం నిర్వహించే ప్రధాన పార్టీల అభ్యర్థులకు దాళ్వా వ్యవసాయ పనులు ఎఫెక్ట్ గట్టిగానే ఉంది. గ్రామాల్లో ప్రజలు వరి కోతలు ధాన్యం మాసుళ్లలో ఉండటం వేకువజామున వెళ్లి సాయంత్రం ఇంటికి తిరిగి రావటంతో అభ్యర్థులు సాయంత్రం వేళ ప్రచారం చేసుకుంటున్నారు. వ్యవసాయదారులు పనులకు వెళ్లి తిరిగి వచ్చిన తర్వాత వాళ్ల ఇంటికి వెళ్లి ఓట్లు అభ్యర్థిస్తున్నారు. ముఖ్యంగా మండపేట, రామచంద్రపురం నియోజకవర్గాలలో వ్యవసాయ పనులు ముమ్మరంగా జరుగుతుండటంతో ఆ ప్రభావం ఇక్కడ ప్రచారంలో కనిపిస్తోంది. మరోపక్క అభ్యర్థులను ఉష్ణోగ్రతలు భయపెడుతున్నాయి. అయితే ఎండలను లెక్క చేయకుండా గెలుపే లక్ష్యంగా అభ్యర్థులు ముందుకు కదులుతున్నారు. ఇక ప్రచారంలో పాల్గొనే వారికి చల్లటి మజ్జిగ, మంచినీళ్లతో పాటు శీతల పానీయాలు ఇచ్చి వచ్చిన వారి దాహార్తిని తీరుస్తున్నారు. మొత్తం మీద మేలో ఎన్నికలు అటు అభ్యర్థులకు ఇటు ప్రచారం కోసం వెళ్లే వారికి అగ్ని పరీక్షని చెప్పక తప్పదు.

బహిష్కరిస్తే..రీపోలింగ్ ఉండదు

సామర్లకోట, మే 4: ఏ కారణం చేతనైనా పోలింగ్ ప్రారంభం కావడం ఆలస్యం అయితే పోలింగ్ సమయాన్ని పెంచరు. నిర్ణీత సమయానికి క్యూలైన్లలో ఉన్నవారికి ఓటు వేసేందుకు అనుమతిస్తారు. ఎంత రాత్రైనా సరే వారంతా ఓటు వేసే వరకూ పోలింగ్ ప్రక్రియకు అనుమతిస్తారు. పోలింగ్ కేంద్రంలో గాని, కేంద్రానికి 100 మీటర్ల పరిధిలో గానీ అభ్యర్థితో బాటు ఏ వ్యక్తీ కూడా ఫలానా గుర్తు వ్యక్తికి ఓటు వేయాలని ప్రచారం చేయడం శిక్షార్హం. ప్రజాప్రాతినిధ్య చట్టం 1951, సెక్షన్ 130 ప్రకారం నేరం. పోలింగ్ కేంద్రాల పరిధిలో ఏమైనా కారణాలతో ఓటింగ్‌ను బహిష్కరిస్తే రీపోలింగ్ నిర్వహించరు. పోలింగ్ కేంద్రంలోకి వెళ్లడానికి గన్‌మెన్‌కు అనుమతి లేదు. ఒక వేళ ఓటు వేసేందుకు గన్‌మెన్ వస్తే తన ఆయుధాన్ని బయట ఉన్న పోలీసుల వద్ద ఉంచి ఓటు వేసి తిరిగి వచ్చి తన ఆయుధాన్ని తీసుకోవాలి. ఓటు వేసే సమయంలో ఫొటోలు తీయడం, వీడియో చిత్రీకరణ నేరం. ఇది రహస్య ఓటింగ్‌కు భంగం కలిగిస్తుంది.



మధురపూడి విమానాశ్రయం

మధురపూడి విమానాశ్రయం

ఉభయగోదావరి జిల్లాలకు తలమానికంగా ఉన్న రాజమహేంద్రవరం విమానాశ్రయం రాజానగరం నియోజకవర్గం కోరుకొండ మండలం మధురపూడిలో ఉంది. ఇక్కడ నుంచి హైదరాబాద్, బెంగళూరు, దేశంలో వివిధ ప్రాంతాలకు విమాన సర్వీసులు ఉన్నాయి. నిత్యం వందలాది మంది ప్రయాణికులు గమ్యస్థానాలకు చేరుతున్నారు..

రాజానగరం నియోజకవర్గం



రాజానగరం నియోజకవర్గానికి ఎన్నో విశిష్టతలు ఉన్నాయి. 2009లో నియోజకవర్గాల పునఃవ్యవస్థీకరణలో భాగంగా రాజానగరం నియోజకవర్గం ఏర్పడింది. అంతకుందు 1952 నుంచి 2009 వరకు ఇది బూరుగుపూడి నియోజకవర్గంగా ఉండేది. కోరుకొండలో 1000 ఏళ్ల చారిత్రాత్మక లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానం ఉంది. కాపవరం గ్రామంలో 1వ శతాబ్దం నాటి బౌద్ధ క్షేత్రం ఉంది. రాజానగరం మండలం పుణ్యక్షేత్రం గ్రామం పక్షుల వలస కేంద్రంగా మారింది. రాజానగరం మండలం పుణ్యక్షేత్రం గ్రామం పక్షుల వలస కేంద్రంగా మారింది. రాజమహేంద్రవరం విమానాశ్రయం కోరుకొండ మధురుపూడి గ్రామంలో ఉంది. అదే విధంగా రాజానగరం నియోజకవర్గాన్ని 3 ప్రాంతాలుగా పిలుస్తారు. రాజానగరం మండలాన్ని చాగల్నాడు ప్రాంతంగా, సీతానగరం ప్రాంతంగా ఏటిగట్టు ప్రాంతం అంటారు. కోరుకొండ ప్రాంతాన్ని ఏజెన్సీకి ముఖ ద్వారంగా మెట్ట ప్రాంతంగా పిలుస్తారు. సీతానగరం మండలం పచ్చని పంట పొలాలు, చెరుకు తోటలు ఉంటే రాజానగరం మండలంలో వివిధ రకాల ఫలవృక్షాలు, పండ్లకు ప్రసిద్ధికి. అదే విధంగా కోరుకొండ మెట్ట ప్రాంతం వరి, మామిడి, జీడిమామిడికి ప్రసిద్ధి. ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఈ నియోజకవర్గంలోనే ఉంది. రాష్ట్రంలో నెంబర్ వన్ ఇసుక సీతానగరం మండలం వంగలపూడి రేవులో లభిస్తుంది. అదే విధంగా ఈ నియోజకవర్గంలో అనేక ప్రైవేట్ విద్యాసంస్థలు, ఏజెన్సీ గ్రామాలు, హోల్‌సేల్ పండ్ల వ్యాపారాలకు ప్రసిద్ధి చెందింది.

● (కోరుకొండ)

లక్ష్మీనరసింహుని ఆలయం



1000 సంవత్సరాలకు పైగా చారిత్రక నేపథ్యం ఉన్న శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం రాజానగరం నియోజకవర్గంలో ఉంది. ఇక్కడ స్వామి వారి కొండపై స్వయంభుగా 13వ శతాబ్దంలో వెలిసారు. కోరిన కోర్కెలు తీర్చేస్వామిగా వేలాది ఎకరాల భూమి గల భూస్వామిగా శ్రీ నరసింహ స్వామికి ఘనమైన చరిత్ర ఉంది.



వలస పక్షుల విడిది కేంద్రం

ఈ నియోజకవర్గంలో పుణ్యక్షేత్రం గ్రామం వలస పక్షుల కేంద్రంగా ఉంది. సైబీరియన్ వలస పక్షుల విడిది కేంద్రంగా ఉంది. జూన్, జూలై లో ఇక్కడకు వచ్చే పక్షులు ఇక్కడే గుడ్లుపెట్టి పొదిగి డిసెంబర్‌లో తిరిగి వెళతాయి. ఈ వలస పక్షులను ఈ గ్రామంలో పుట్టింటికి వచ్చే ఆడబిడ్డగా జాగ్రత్తగా చూసుకుంటారు.రాజమహేంద్రవరానికి ఈ గ్రామం 7 కిలోమీటర్ల దూరంలో ఉంది.



పండ్ల మార్కెట్

రాజానగరం మండలంలో సుమారు 2 వేల హెక్టార్లలో అటవీ ప్రాంతం ఉంది. లాలాచెరువులో ఏపీ ఫారెస్ట్ అకాడమీ ఉంది. ఇక్కడ మామిడి, జీడిమామిడి సీతాఫలం, నిమ్మ, నారింజ, సపోట, బత్తాయి వంటి అనేక రకాల సీజనల్ పండ్లు పుష్కలంగా లభిస్తాయి. సుమారు 5 వేల హెక్టార్లలో పండ్ల తోటలు ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే దివాన్ చెరువు హోల్‌సేల్ పండ్ల వ్యాపారానికి కేంద్రంగా మారింది. ఇక్కడ పండే సీతాఫలాలకు దేశ రాజధాని ఢిల్లీలో మంచి డిమాండ్ ఉంది.

బూరుగుపూడి నుంచి..

2009 నియోజకవర్గ పునర్వ్యవస్థీకరణకు ముందు ఈ నియోజకవర్గాన్ని బూరుగుపూడి నియోజకవర్గంగా పిలిచేవారు. అప్పట్లో బూరుగుపూడి నియోజకవర్గంలో కోరుకొండ, సీతానగరం, గోకవరం మండలాలు ఉండేవి. రాజానగరం మండలం కడియం నియోజకవర్గంలో ఉండేది. మద్రాసు ఉమ్మడి రాష్ట్రంలో ఉండగా 1952లో బూరుగుపూడి నియోజకవర్గం ఏర్పడింది. మొదటిసారి ఎమ్మెల్యేగా సీతానగరం మండలం వంగలపూడి గ్రామానికి చెందిన నీరు కొండ వెంకటరామారావు కృషికా లోక్‌పార్టీ తరపున ఎమ్మెల్యేగా ఎంపికయ్యారు. అప్పట్లో ఆయన వ్యవసాయ శాఖ సహాయ మంత్రిగా పని చేశారు. తదుపరి 1956లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడింది. ఆ తర్వాత 1957లో ఏర్పడిన శాసన సభకు ద్విసభ్య నియోజకవర్గంగా బూరుగుపూడి, కోరుకొండ నియోజకవర్గాలు ఉండేవి. బత్తిన సుబ్బారావు కోరుకొండ నుంచి ఇండిపెండెంట్‌గాను, నీరుకొండ వెంకట రామారావు సతీమణి నీరుకొండ వెంకటరత్నమ్మ కృషికా లోక్ పార్టీ తరపున ఎమ్మెల్యేలుగా ఎన్నికయ్యారు. ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో వ్యవసాయ శాఖ సహాయ మంత్రిగా ఉన్న నీరుకొండ వెంకట రామారావు కృషికా లోక్ పార్టీ అకాలమరణం చెందడంతో ఏకగ్రీవంగా 1957లో ఆయన భార్య నీరుకొండ వెంకటరత్నం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 1962లో బత్తిన సుబ్బారావు కాంగ్రెస్ అభ్యర్థిగా బూరుగుపూడి నియోజకవర్గాన్ని, కాండ్రు వీరన్న కోరుకొండ నియోజకవర్గం(కాంగ్రెస్) ఇద్దరు సభ్యులు ఎమ్మెల్యేలుగా ఎన్నికయ్యారు. 1967లో కడియం నియోజకవర్గం ఏర్పడింది. త్రిసభ్య నియోజకవర్గాలు రద్దు అయ్యాయి. బూరుగుపూడి నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా కాండ్రు వీరన్న మరోసారి ఎమ్మెల్యేగా విజయం సాధించారు. 1972లో కోరుకొండ మండలం రాఘవాపురం గ్రామానికి చెందిన కోర్పు రామచంద్రరావు కాంగ్రెస్ అభ్యర్థిగా (అప్పట్లో కాంగ్రెస్ పార్టీ గుర్తు ఆవుదూడ ఉండేది) విజయం సాధించారు. 1978లో కాంగ్రెస్ పార్టీ రెండుగా చీలిపోయింది. ఇందిరా కాంగ్రెస్ హస్తం గుర్తుపై రాజానగరం మండలం దివాన్‌చెరువు గ్రామానికి చెందిన వర్రే పద్మరాజు ఇందిరా కాంగ్రెస్ ఎమ్మెల్యేగా గెలుపొందారు. తదుపరి 1983లో టీడీపీ ఆవిర్భావం జరిగి బూరుగుపూడి నియోజకవర్గం నుంచి టీడీపీ అభ్యర్థిగా పెందుర్తి సాంబశివరావు విజయం సాధించారు. 1985లో మధ్యంతర ఎన్నికలు వచ్చాయి. ఈ ఎన్నికల్లో తిరిగి పెందుర్తి సాంబశివరావు టీడీపీ ఎమ్మెల్యేగా గెలిచారు. 1989లో కోరుకొండ మండలం శ్రీరంగపట్నం గ్రామానికి చెందిన బదిరెడ్డి అప్పన్నదొర కాంగ్రెస్ ఎమ్మెల్యేగా గెలుపొందారు. 1994లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కోరుకొండ మండలం రాఘవాపురం గ్రామానికి చెందిన కోర్పు వెంకట రామకృష్ణ టీడీపీ ఎమ్మెల్యేగా గెలుపొందారు. 1999లో కోర్పు వెంకట రామకృష్ణ సతీమణి కోర్పు అచ్చిమాంబ టీడీపీ తరుపున ఎమ్మెల్యేగా గెలుపొందారు. 2004లో కాకినాడకు చెందిన చిట్టూరి రవీంద్ర కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా బూరుగుపూడి నియోజకవర్గం నుంచి ఎన్నికయ్యారు. 2009లో నియోజకవర్గాల పునర్విభజన జరిగింది. బూరుగుపూడి నియోజకవర్గం కనుమరుగై రాజానగరం నియోజకవర్గం ఆవిర్భవించింది. పూర్వం బూరుగుపూడి నియోజకవర్గంలోని కోరుకొండ, సీతానగరం మండలాలను రాజానగరం నియోజకవర్గంలో కలిపారు. గోకవరం మండలాన్ని జగ్గంపేట నియోజకవర్గంలో కలిపారు.

విద్య, వ్యాపార, ఆధ్యాత్మిక కేంద్రం

కాపవరం బౌద్ధ స్థూపం

కోరుకొండ మండలం కాపవరం గ్రామంలో గల పాండవుల కొండ 1వ శతాబ్దం నాటి కొండ. బౌద్ధ స్థూపాల్లో ఆరామాలు ఉన్నాయి. ఇది కేంద్ర పురావస్తు పరిశోధన సంస్థ ఆధ్వర్యంలో ఉంది. ఇది పర్యాటక ప్రాంతంగా ఉంది.

రియల్ ఎస్టేట్ కేంద్రంగా..

నియోజకవర్గం రాజమహేంద్రవరానికి చేరువలో ఉండటం వల్ల ఇక్కడ రియల్‌ఎస్టేట్ వ్యాపారం బాగా విస్తరించింది. పెద్ద పెద్ద విస్తీర్ణంలో లేఅవుట్లు వేస్తున్నారు. ఈ కారణంగానే నియోజకవర్గంలోని 11 గ్రామపంచాయతీలను రాజమహేంద్రవం నగర పాలకసంస్థలో విలీనం చేశారని చెప్పవచ్చు.

ఎడ్యుకేషనల్ హబ్



రాజానగరం నియోజకవర్గం ఎడ్యుకేషన్ హబ్‌గా మారింది. తెలుగురాష్ట్రాల్లో అత్యధిక కళాశాలలు కలిగిన ఆదికవి నన్నయ విశ్వ విద్యాలయం ఇక్కడుంది. అనేక ఇంజనీరింగ్, ఫార్మసీ, వైద్యకళాశాలలు, ఇతర ప్రైవేట్ విద్యాసంస్థలు ఈ నియోజకవర్గంలో ఉన్నాయి.

బంగారు కోనసీమగా తీర్చిదిద్దుతా



జిల్లాను టూరిజం హబ్‌గా చేస్తా
రైతుల సమస్యలను పరిష్కరిస్తా
గురుకుల పాఠశాలలపై దృష్టి
ప్రచారంలో మహిళలు, యువకులు బ్రహ్మరథం పడుతున్నారు
అమలాపురం లోక్‌సభ కూటమి అభ్యర్థి గంటి హరీష్‌మాధుర్

ప్రశ్న: ప్రచారం ఎలా జరుగుతోంది?
హరీష్: ఇరవై రోజులుగా ప్రచారం చేస్తున్నా. కూటమిలోని పార్టీల నాయకులు, కార్యకర్తలు ముందుండి నడిపిస్తున్నారు. ఓటర్లు సోదరభావంతో అక్కున చేర్చుకుంటున్నారు.

ప్రజా స్పందన ఎలా ఉంది?
అమలాపురం లోక్‌సభ పరిధిలోని ఏ పల్లెకు వెళ్లినా ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. మహిళలు, యువత చూపిస్తున్న ఆదరణను ఎప్పటికీ మరిచిపోలేను. మత్స్యకార గ్రామాల్లో పూల వర్షం కురిపిస్తున్నారు.

గెలుపు అవకాశాలు ఎలా ఉన్నాయి?
ఓటర్ల ఆశీర్వాద బలం ఎక్కువగా ఉంది. యువ ఓటర్లు ఎండలను సైతం లెక్క చేయకుండా నాతో కలిసి నడుస్తున్నారు. వారి ఆదరణ చేస్తుంటే ఘన విజయం తథ్యమనిపిస్తోంది.

మెజార్టీ వర్గాలకు ఏం చేస్తారు?
నా ఎస్సీ.. నా బీసీ.. నా ఎస్టీ... అంటూ జగన్ ప్రభుత్వం వారిని నిలువునా ముంచేసింది. కార్పొరేషన్లను పూర్తిగా నిర్వీర్యం చేశారు. సబ్ ప్లాన్ నిధులను దారిమళ్లించారు. దళితుల సంక్షేమ పథకాలను, కార్పొరేషన్లను పునరుద్ధరించి ఆయా వర్గాల వారి అభివృద్ధికి పాటుపడతాను.

గత పాలకుల హయాంలో జరిగిన అన్యాయాలు ఏమిటి?
రైల్వే లైన్ పూర్తి చేస్తామన్నారు. పార్లమెంటులోనూ చర్చించలేదు. కోటిపల్లి-నర్సాపురం రైల్వేలైన్‌కు కనీస నిధులు తీసుకురాలేదు. చివరకు రాష్ట్ర ప్రభుత్వ వాటా నిధులు విడుదల చేయలేదు. తీర ప్రాంత లంక గ్రామాల ప్రజల సమస్యలను పరిష్కరించలేదు. కొబ్బరి ఆధారిత పరిశ్రమలు లేవు. కొబ్బరికి ధర లేకుండా చేశారు.

ప్రజలకు అందుబాటులో ఉంటారా?
గత ఎన్నికల్లో ఓటమి పాలైనప్పటికీ అమలాపురం కేంద్రంగా ఇక్కడే స్థిర నివాసం ఏర్పాటు చేసుకున్నా. ఎప్పుడు ఎవరికి ఏ కష్టం వచ్చినా ముందుంటున్నా. ప్రజలతో మమేకమై వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నా. ఎప్పటికీ అమలాపురంలోనే ఉంటా.

ఏ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యమిస్తారు?
ఎన్నికల్లో విజయం సాధించిన తర్వాత కోనసీమ రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా. కొబ్బరి రైతులను ఆదుకునేందుకు నాఫెడ్ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయిస్తా. లంక గ్రామాల నదీకోత నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుని రివిట్‌మెంట్, గ్రోయిన్లు నిర్మిస్తాను.

కూటమి పార్టీల సహకారం ఎలా ఉంది?
జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు వెన్నుదన్నుగా నిలుస్తున్నారు. ఎక్కడ ప్రచారానికి వెళ్లినా వారే ముందుంటున్నారు.

కుటుంబ సభ్యుల సహకారం ఎలా ఉంది?
ఎంపీగా పనిచేసిన తల్లి విజయకుమారి అందిస్తున్న సహకారం ఎన్నటికీ మరువలేను. సోదరీమణులు రమ్య, దీప్తి ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. బంధు వర్గీయులు అండగా ఉన్నారు.

కూటమి మేనిఫెస్టోకు స్పందన ఎలా ఉంది?
సూపర్-6 పథకాలతో కూటమి అభ్యర్థులు దూసుకుపోతున్నారు. మేనిఫెస్టో మరింత జోష్ పెంచింది. ప్రజలు ఓట్ల వర్షం కురిపించడం ఖాయం.

మీకంటూ ప్రత్యేక విజన్ ఉందా?
జిల్లాలో తీర ప్రాంతం ఎక్కువ ఉంది. ప్రసిద్ధినొందిన దేవాలయాలు ఎన్నో ఉన్నాయి. వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకుని టెంపుల్ టూరిజాన్ని అభివృద్ధి చేయాలనుకుంటున్నా. టూరిజం హబ్‌గా జిల్లాను తీర్చిదిద్దేందుకు ఇప్పటికే ప్రత్యేక ప్రణాళికలు రూపొందించా. జిల్లా కేంద్రమైన అమలాపురంలో ఔటర్ రింగ్ రోడ్ల నిర్మాణానికి కృషి చేస్తా.

గ్రామీణ ప్రాంతాల సమస్యలపై దృష్టి సారిస్తారా?
టీడీపీ హయాంలో 2014-19 కాలంలో చేసిన రోడ్లు, డ్రైన్ల అభివృద్ధి పనులే తప్ప వైసీపీ ఏమీ చేయలేదని ప్రజలే చెప్తున్నారు. ఇంటింటికీ మంచినీటి కుళాయిలు ఏర్పాటుచేయిస్తా. పల్లెలన్నింటినీ అనుసంధానం చేస్తూ రైతులకు, అన్ని వర్గాల ప్రజలకు మేలు చేకూర్చేలా రోడ్లు, ప్రజారోగ్యం దృష్ట్యా డ్రైన్ల నిర్మాణంతో పాటు శ్మశానవాటికల ఏర్పాటుకు కృషి చేస్తా.

రైతుల కోసం ప్రణాళికలున్నాయా?
పంట కాల్వలను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయడంతో పాటు పంటలు ముంపు బారిన పడకుండా డ్రెయిన్ల ఆధునికీకరణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటా. సముద్రంలోకి ముంపునీరు దిగేలా మొగలను పూర్తిస్థాయిలో ఆధునికీకరిస్తాను.

గురుకులాల్లో సమస్యల పరిష్కారానికి ఏం చర్యలు తీసుకుంటారు?
గోడి గురుకుల పాఠశాలకు నా తండ్రి బాలయోగి పేరు తొలగించినా బాధపడలేదు. అక్కడ విద్యార్థులు పడుతున్న బాధలు వర్ణనాతీతం. కనీసం వాష్‌రూమ్‌లు లేవు. ఫ్యాన్లు తిరగవు. పౌష్టికాహారం లేదు. సమస్యలు చెప్పిన విద్యార్థులను ఇంటికి పంపించేస్తున్నారు. అధికారంలోకి రాగానే గురుకుల పాఠశాలలపై పూర్తిస్థాయిలో దృష్టి సారించి ఆధునికీకరణ చర్యలు చేపడతాను.

\- అమలాపురం టౌన్

భూములను లాగేసుకునే చట్టంలా ఉంది

దేశంలో ఎక్కడా లేని యాక్ట్‌ను ఏపీలో అమలు చేయడం దారుణం
న్యాయవాదుల సెమినార్‌లో న్యాయ నిపుణుల ఆందోళన

మండపేట, మే 4: దేశంలో ఎక్కడా అమలులో లేని ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను ఏపీలో అమలు చేయడం దారుణమని, ప్రజల ఆస్తులు, భూములకు భద్రత లేకుండా పోయిందని ప్రముఖ న్యాయవాది, బార్ కౌన్సిల్ సభ్యుడు ముప్పాళ్ల సుబ్బారావు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల ఆస్తులకు సంబంధించిన రికార్డుల పత్రాలను ప్రభుత్వం వద్ద ఉంచుకుని వాటి జిరాక్సు పత్రాలు ప్రజలకు ఇవ్వడం ఏమిటని ప్రశ్నించారు. ప్రజా ఆస్తులు ప్రభుత్వ ఆధీనంలో ఉంటే ఇక వాటికి రక్షణ ఎక్కడ ఉంటుందని ప్రశ్నించారు. మండపేట పట్టణంలో శనివారం స్థానిక లయన్స్ క్లబ్‌లో ల్యాండ్ టైటిలింగ్ యాక్టుపై న్యాయవాదులు సెమినార్ న్యాయవాది వేగుళ్ల రామ్మోహన్‌కుమార్ అధ్యక్షతన జరిగింది. సెమినార్‌కు ప్రముఖ న్యాయవాది, బార్ కౌన్సిల్ సభ్యుడు ముప్పాళ్ల సుబ్బారావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. దేశంలో ఎక్కడా అమలు చేయని ల్యాండ్ టైటిల్ యాక్టు విధానం తక్షణమే రద్దు చేయాలని న్యాయవాదులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గుజరాత్‌లో మినహా ఈ యాక్టు అమలులో లేదన్నారు. ఇపుడు పథకం ప్రకారం ప్రభుత్వం ఏపీలో అమలు చేస్తుందన్నారు. ఇప్పటివరకు భూహక్కు, యాజమాన్యపు హక్కులు న్యాయస్థానం పరిధిలో నిర్ణయించే వారన్నారు. ఇక నుంచి న్యాయస్థానాలకు బదులుగా ప్రభుత్వ రెవెన్యూ శాఖ అధికారులు చేతుల్లోనే ల్యాండ్ టైటిలింగ్ యాక్టు ఉంటుందన్నారు. ముఖ్యంగా గ్రామాల్లో రైతులు, సామాన్య ప్రజలు కంప్యూటర్‌పై అవగాహన లేని వారు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని పలువురు అభిప్రాయపడ్డారు. ఇలాంటి దుర్మార్గపు యాక్టును తక్షణమే రద్దు చేయాలని న్యాయవాదులతో సహా ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రెవెన్యూ అధికారులు సహకారం ఉంటే చాలు ఆక్రమణదారులు. ల్యాండ్ మాఫియాలకు ఈ యాక్టు ఎంతగానో మేలు చేసే విధంగా ఉంటే హక్కుదారులకు మాత్రం చిక్కులు తెచ్చే విధంగా ఉందన్నారు. ఈ చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలని న్యాయవాదులు ప్రముఖులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమావేశంలో చట్టం వల్ల కలిగే నష్టాల గురించి ప్రజలకు వివరించే బాధ్యతను అందరూ తీసుకోవాలని నేతలు సూచించారు. సమావేశానికి హాజరైన కూటమి అభ్యర్థి ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు వైసీపీ తీసుకువచ్చిన ఈ భూహక్కు చట్టాన్ని రద్దుచేసే బాధ్యత కూటమి ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. ఇదే విషయాన్ని తమ అధినేత చంద్రబాబునాయుడు ప్రకటించిన విషయాన్ని వేగుళ్ల గుర్తు చేశారు.



వైసీపీని ఓడిద్దాం..అమరావతిని నిర్మిద్దాం పోస్టర్ల ఆవిష్కరణ

వైసీపీని ఓడిద్దాం అమరావతిని నిర్మిద్దాం పోస్టర్ల విడుదల

మండపేట పట్టణంలో శనివారం న్యాయవాదులు రూపొందించిన వైసీపీని ఓడిద్దాం, అమరావతిని నిర్మిద్దాం వాల్‌పోస్టర్లను న్యాయవాది ముప్పాళ్ల సుబ్బారావు, కూటమి అభ్యర్థి ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆలమూరు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జొన్నపల్లి సత్యనారాయణ, న్యాయవాదులు, గుణ్ణం వీరవెంకటసత్యనారాయణ, కోటిపల్లి సాయిరాం, దూళి జయరాజు, కప్పల సునీల్‌కుమార్, చంద్రప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

శిరోముండనం కేసు తీర్పుపై ప్రభుత్వం క్రాస్ అప్పీల్‌కు వెళ్లాలి

దళిత సంఘాల ఐక్య వేదిక డిమాండ్



జిల్లా రెవెన్యూ అధికారి వెంకటేశ్వర్లుకు వినతిపత్రం అందజేస్తున్న ఐక్య వేదిక ప్రతినిధులు

అమలాపురం టౌన్, మే 4: వెంకటాయపాలెం శిరోముండనం కేసులో ముద్దాయిలకు ట్రయల్ కోర్టు విధించిన శిక్ష నేర తీవ్రతకు సరితూగేలా లేదని విశాఖ దళిత సంఘాల ఐక్య వేదిక రాష్ట్ర సమన్వయకర్త డాక్టర్ బూసి వెంకటరావు ఆరోపించారు. శిక్షను రద్దు చేయాలని నేరస్తులే హైకోర్టును ఆశ్రయించడం విడ్డూరంగా ఉందన్నారు. తోట త్రిమూర్తులు అప్పీలుపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే క్రాస్ అప్పీల్ వేయాలని ఆయన డిమాండ్ చేశారు. శిరోముండనం కేసులో బాధితులైన కె.చినరాజు, సీహెచ్ పట్టాభిరామయ్య, వివిధ ప్రజా సంఘాలతో కలిసి శనివారం ఆయన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా కలెక్టరేట్‌కు వచ్చి డీఆర్వో ఎం.వెంకటేశ్వర్లుకు వినతిపత్రం అందజేశారు. అనంతరం బాధితులతో కలిసి డాక్టర్ వెంకటరావు, మానవహక్కుల వేదిక ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు మహ్మద్ ఇక్బాల్ మాట్లాడారు. ప్రభుత్వమే నేరస్తులకు కొమ్ముకాస్తే సామాన్యులకు దిక్కెవరని ప్రశ్నించారు. శిరోముండనం కేసులో జైలుశిక్ష పడిన తోట త్రిమూర్తులకు ఎమ్మెల్యే సీటు ఇచ్చి వైసీపీ తన నైజాన్ని చాటుకుందని విమర్శించారు. ప్రభుత్వ సహకారంతోనే తోట త్రిమూర్తులు హైకోర్టులో అప్పీలుకు వెళ్లారని ఆరోపించారు. అధికార యంత్రాంగం అట్రాసిటీకి పాల్పడితే చట్టప్రకారం తీవ్రంగా పరిగణిస్తారని అదే ఎమ్మెల్యే హోదాలోనే త్రిమూర్తులు అట్రాసిటీ నేరానికి పాల్పడడం వల్ల శిక్షలు మరింత తీవ్రంగా ఉండాలన్నారు. కానీ ట్రయల్ కోర్టు కేవలం 18 నెలలు సాధారణ శిక్ష విధించంతో ఆ తీర్పుపై ప్రభుత్వం క్రాస్ అప్పీలుకు వెళ్లాలని డిమాండు చేశారు. అనంతరం ఎస్పీ ఎస్.శ్రీధర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. విదసం ఐక్యవేదిక సహాయ కన్వీనర్ బళ్ల కుమార్, కె.రాము, మానవహక్కుల వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యేడిద రాజేష్, పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రేవు తిరుపతిరావు, ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షుడు జె.సత్తిబాబు, కొండేపూడి రవి తదితరులు పాల్గొన్నారు.

భక్తులతో రత్నగిరి కిటకిట



వ్రతాలు ఆచరిస్తున్న భక్తులు

అన్నవరం, మే 4: ప్రముఖ పుణ్యక్షేత్రమైన సత్యదేవుడి సన్నిధి ఆదివారం భక్తులతో కిటకిటలాడింది. ఇటీవల పది, ఇంటర్ పరీక్షలు ఫలితాలు వెలువడడంతో ఉత్తీర్ణులైన విద్యార్థులు తమ తల్లిదండ్రులతో స్వామిని దర్శించి మొక్కులు చెల్లించుకున్నారు. మండుటెండను సైతం లెక్కచేయకుండా భక్తులు స్వామి సన్నిధికి చేరుకుని వ్రతాలాచరించారు. ఎండ నుంచి భక్తులకు ఉపశమనం కలిగించేందుకు అధికారులు మజ్జిగ పంపిణీ చేస్తూ పలుచోట్ల తాటాకు పందిళ్లను వేయించారు. శనివారం ఒక్కరోజు వివిధ విభాగాల ద్వారా సుమారు రూ.35 లక్షలు ఆదాయం లభించింది.

నేడు హీరో సాయిధరమ్‌తేజ్ రోడ్‌షో

పిఠాపురం, మే 4: పిఠాపురం నియోజకవర్గంలో మెగా సుప్రీం హీరో సాయిధరమ్ తేజ్ ఆదివారం రోడ్ షో నిర్వహించనున్నారు. పిఠాపురం నుంచి పోటీ చేస్తున్న జనసేన అధినేత పవన్‌కల్యాణ్, కాకినాడ ఎంపీ అభ్యర్థి తంగెళ్ల ఉదయ శ్రీనివాస్‌లకు మద్దతుగా పిఠాపురం, గొల్లప్రోలు మండలాల్లో పర్యటించనున్నట్లు జనసేన పార్టీ వర్గాలు తెలిపాయి. ఆదివారం సాయంత్రం 4 గంటలకు పాత కందరాడ నుంచి ప్రారంభమయ్యే రోడ్‌షో కొత్త కందరాడ, కుమారపురం, చిత్రాడ, చినజగ్గంపేట, తాటిపర్తి, వన్నెపూడి, కొడవలి గ్రామాల మీదుగా సాగుతుంది. పవన్ తరపున సాయిధరమ్‌తేజ్ నిర్వహించే ప్రచార కార్యక్రమాల్లో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, మెగా అభిమానులు విజయవంతం చేయాలని నేతలు కోరారు.

వైసీపీ అరాచక పాలనకు పది రోజుల్లో ముగింపు

అమలాపురం లోక్‌సభ కూటమి అభ్యర్థి
గంటి హరీష్‌మాధుర్



మీ ఓటు నాకే అమ్మా: తాళ్లరేవు మండలం సుంకరపాలెంలో మహిళను ఓటు అభ్యర్థిస్తున్న హరీష్‌మాధుర్

అమలాపురం టౌన్, మే 4: వైసీపీ అరాచక పాలనకు మరో పది రోజుల్లో ముగింపు పలికేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని అమలాపురం లోక్‌సభ స్థానానికి కూటమి తరపున పోటీ చేస్తున్న టీడీపీ అభ్యర్థి గంటి హరీష్‌మాధుర్ పేర్కొన్నారు. చెత్తపై పన్ను వేసిన చెత్త ప్రభుత్వాన్ని చెత్త బుట్టలో పడేయడం ఖాయమని పేర్కొన్నారు. ఏ రాష్ట్రంలోనూ లేని ల్యాండ్ టైటిలింగ్ చట్టాన్ని రాష్ట్రంలో అమలుచేసి ప్రజల భూములకు రక్షణ లేకుండా చేసిన ఘనత జగన్‌కే దక్కుతుందన్నారు. ప్రజల భూములకు, ఆస్తులకు రక్షణతో పాటు రాష్ట్రాభివృద్ధి కోసం చంద్రబాబును ముఖ్యమంత్రిని చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ముమ్మిడివరం నియోజకవర్గ పరిధిలోని తాళ్లరేవు మండలం సుంకరపాలెం, కాపులపాలెం, ఉప్పంగల గ్రామాల్లో హరీష్‌మాధుర్ శనివారం విస్తృతంగా పర్యటించారు. ఇంటింటికీ తిరిగి ఎమ్మెల్యే అభ్యర్థి దాట్ల సుబ్బరాజుతో పాటు తనకు సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. దారి పొడవునా మహిళలు, యువత హారతులిస్తూ ఘన స్వాగతం పలికారు. అనంతరం రామచంద్రపురం నియోజకవర్గ పరిధిలోని కాజులూరు మండలం నామవానిపాలెంతో పాటు పలు గ్రామాల్లో హరీష్‌మాధుర్ ప్రచారం నిర్వహించారు. టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వాసంశెట్టి సుభాష్‌కు, తనకు సైకిల్ గుర్తుపై ఓట్లు వేయాలని అభ్యర్థించారు. నియోజకవర్గంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ప్రచారంలో నాయకులు మోపూరి శ్రీనివాస్‌కిరణ్, మోపూరి వెంకటేశ్వరరావు, టేకుమూడి లక్ష్మణరావు, ధూళిపూడి వెంకటరమణ, ఎం.సూర్యనారాయణ, జక్కల ప్రసాద్ బాబు, ఎం.భైరవమూర్తి, బి.వేణుగోపాలం పాల్గొన్నారు. అనంతరం కొత్తపేట నియోజకవర్గ పరిధిలోని ఆత్రేయపురం మండలంలో హరీష్‌మాధుర్ రోడ్‌షో నిర్వహించారు. ర్యాలి, అంకంపాలెం, నార్కెడుమిల్లి, బొబ్బర్లంక గ్రామాల్లో రోడ్‌షో నిర్వహించారు. అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పేరవరం, వద్దిపర్రు, ఆత్రేయపురం మీదుగా మెర్లపాలెం చేరుకుని ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే అభ్యర్థి బండారు సత్యానందరావుకు, తనకు సైకిల్ గుర్తుపై ఓట్లువేసి గెలిపించాలని ఓటర్లకు పిలుపునిచ్చారు. పలు గ్రామాల్లో యువకులు అధిక సంఖ్యలో హరీష్‌మాధుర్ సమక్షంలో టీడీపీలో చేరగా వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ప్రచారంలో మండల శాఖ అధ్యక్షుడు ముదునూరి వెంకట్రాజు, క్లస్టర్ ఇన్‌చార్జిలు కరుటూరి నరసింహారావు, ముళ్లపూడి భాస్కరరావు, మద్దూరి సుబ్బారావు, మాజీ సర్పంచ్ పి.పుల్లంరాజువర్మ, మద్దింశెట్టి సత్యనారాయణ, జల్లి కామేశ్వరరావు, కుసుమే సుబ్బారావు, చిటికెన సత్యనారాయణ, మెర్ల రాము, బీజేపీ మండల శాఖ అధ్యక్షుడు నడింపల్లి సుబ్బరాజు పాల్గొన్నారు.



కాజులూరు మండలం పల్లిపాలెంలో యువకుడితో...



కాజులూరు మండలం పల్లిపాలెంలో నామవానిపాలెంలో...



ఆత్రేయపురం మండలం ర్యాలిలో రోడ్‌షో



కలెక్టరేట్‌లో శిక్షణ పీవో, ఏపీవోలకు శిక్షణ ఇస్తున్న మాస్టర్ ట్రైనీ

పోలింగ్ నిర్వహణపై పీవోలకు పూర్తి అవగాహన ఉండాలి

అమలాపురం టౌన్, మే 4: సార్వత్రిక ఎన్నికల పోలింగ్ నిర్వహణపై ప్రిసైడింగ్ అధికారులకు సంపూర్ణ అవగాహన ఉండాలని అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి జి.కేశవర్ధనరెడ్డి పేర్కొన్నారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో శనివారం అసెంబ్లీ స్థాయి పీవో, ఏపీవోలకు నోడల్ అధికారి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మాస్టర్ ట్రైనీలు శిక్షణ ఇచ్చారు. ఎన్నికల ప్రక్రియలో అనుమానాలుంటే ఇప్పుడే నివృత్తి చేసుకోవాలని సూచించారు. సమగ్ర అవగాహన ఉన్నప్పుడే పోలింగ్ ప్రక్రియ సజావుగా జరుగుతుందన్నారు. మాక్ పోల్ నిర్వహించకపోతే ఎన్నిక రద్దయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. పోలింగ్ ప్రక్రియపై పీవోలు, ఏపీవోలు అడిగిన సందేహాలను ఎన్నికల శిక్షణ నోడల్ అధికారి ఎస్.మధుసూదన్ నివృత్తి చేశారు. తహసీల్దారు జి.కనకరాజు, మాస్టర్ ట్రైనీ సరిదే సత్యపల్లంరాజు పాల్గొన్నారు.

బ్యాంకు లావాదేవీలపై దృష్టి సారించాలి

సార్వత్రిక ఎన్నికల్లో ఓటర్లను ఎటువంటి ప్రలోభాలకు గురి చేయకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు సిబ్బంది సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ హిమాన్షు శుక్లా సూచించారు. ప్రధానంగా బ్యాంకు లావాదేవీలతో పాటు పోస్టల్ ఆర్డర్లు, యూపీఐ పేమెంట్లపై ఎన్నికల సిబ్బంది దృష్టి కేంద్రీకరించాలన్నారు. బ్యాంకుల్లో పెద్ద మొత్తంలో డిపాజిట్లు, నగదు ఉపసంహరణలపైనా నిఘా ఉంచాలన్నారు. ఎక్కడైనా అనుమానాస్పద కేసులు గమనిస్తే వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలన్నారు.

జిల్లాలో 85ఏళ్ల పైబడిన వృద్ధులు 8,343 మంది, దివ్యాంగులు 25,998 మంది ఉన్నారన్నారు. కానీ హోం ఓటింగ్‌కు 1,251 మంది మాత్రమే దరఖాస్తు చేసుకున్నారన్నారు. ఈ నెల 7 నుంచి 10వ తేదీలోపు హోం ఓటింగ్ ప్రక్రియను పూర్తి చేస్తామని కలెక్టర్ చెప్పారు.

సఖినేటిపల్లిలో రూ.6.58 లక్షల నగదు సీజ్

అమలాపురం టౌన్, మే 4: సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా నియమించిన ఎఫ్ఎస్టీ, ఎస్ఎస్టీ బృందాలు శనివారం జిల్లాలో విస్తృత తనిఖీలు నిర్వహించినట్టు ఎస్పీ ఎస్.శ్రీధర్ తెలిపారు. సఖినేటిపల్లి మండలం మూడు తూముల సెంటర్లో ఎస్ఎస్టీ బృందం ఆధ్వర్యంలో మధ్యాహ్నం రూ.2,10,820 నగదు, సాయంత్రం రూ.4,48,000 నగదు స్వాధీనం చేసుకుని సీజ్ చేసినట్టు ఎస్పీ తెలిపారు.

జిల్లాలో నేటి నుంచి పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్

నియోజకవర్గానికి ఒక ఫెసిలిటేషన్ కేంద్రం

అమలాపురం టౌన్, మే 4: సార్వత్రిక ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బందికి ఆదివారం నుంచి పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌ను ప్రారంభిస్తున్నట్టు కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి హిమాన్షు శుక్లా శనివారం తెలిపారు. ఈ నెల 5, 6, 7 తేదీల్లో పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జిల్లాలోని నియోజకవర్గ కేంద్రాల్లో ఏడు ఫెసిలిటేషన్ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. రామచంద్రపురం అసెంబ్లీ.. వీఎస్ఎం డిగ్రీ కళాశాల (రామచంద్రపురం), ముమ్మిడివరం అసెంబ్లీ... జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల (ముమ్మిడివరం), అమలాపురం అసెంబ్లీ... జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల(అమలాపురం), రాజోలు అసెంబ్లీ... రోటరీ క్లబ్ భవనం (రాజోలు), గన్నవరం అసెంబ్లీ... జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (పి.గన్నవరం), కొత్తపేట అసెంబ్లీ... శ్రీమతి చింతం అమ్మాణమ్మ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (కొత్తపేట), మండపేట అసెంబ్లీ... ప్రభుత్వ డిగ్రీ కళాశాల (మారేడుబాక). నిర్దేశించిన మూడు రోజుల్లో ఉదయం 7 నుంచి సాయంత్రం 6 గంటలలోపు పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకోవాలన్నారు. ఈ నెల 5వ తేదీన ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, ఇతర పోలింగ్ సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించామన్నారు. 6న పోలీసు సిబ్బందితో పాటు అత్యవసర సేవల పరిధిలో ఉన్న ఉద్యోగులు, సూక్ష్మ పరిశీలకులు పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకోవాలి. 7వ తేదీన ఎన్నికల విధుల్లో ఉన్న వీడియోగ్రాఫర్లు, డ్రైవర్లు, సెక్టార్ అధికారులు, పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు.

జిల్లాలో విధులు నిర్వరిస్తూ ఇతర జిల్లాల్లో ఓటు కలిగి ఉన్న ఉద్యోగులకు ఈ నెల 7, 8 తేదీల్లో పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునే సదుపాయం కల్పించారు. పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ జిల్లాల్లో ఓటు కలిగిన ఉద్యోగులకు అమలాపురం జిల్లా పరిషత్ బాలుర, బాలికల ఉన్నత పాఠశాలల్లో పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ కేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు.

అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 2,720 మంది పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకోనున్నట్టు రిటర్నింగ్ అధికారి జి.కేశవర్ధనరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. నియోజకవర్గంలో పీవోలు, ఏపీవోలు 653 మంది, ఓపీవోలు 1101 మంది, అత్యవసర సేవల సిబ్బంది 245 మంది, బీఎల్వోలు, మైక్రో అబ్జర్వర్లు 374 మంది పోస్టల్ బ్యాలెట్ పొందారన్నారు. వీరితో పాటు ఇతర జిల్లాలకు చెందిన ఉద్యోగ ఓటర్లు 347 మంది పోస్టల్ బ్యాలెట్‌ను ఫెసిలిటేషన్ కేంద్రంలో వినియోగించుకోనున్నట్టు ఆర్వో తెలిపారు.

ఈ నెల 7 నుంచి 9 వరకు 85 ఏళ్ల పైబడిన వృద్ధులతో పాటు దివ్యాంగత్వం కలిగిన ఓటర్లకు హోం ఓటింగ్ సదుపాయం కల్పించామన్నారు. ఇందుకోసం ప్రత్యేక బృందాలను నియమించినట్టు ఆర్వో తెలిపారు.

పీవో, ఏపీవోల శిక్షణ పరిశీలన

పి.గన్నవరం, మే4: పి.గన్నవరం హైస్కూల్లో పీవో, ఏపీవోలకు శనివారం నిర్వహించిన శిక్షణను కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి హిమాన్షుశుక్లా పరిశీలించారు. ఏవిధంగాశిక్షణ ఇస్తున్నారో రిటర్నింగ్ అధికారి ఎ.శ్రీరామచంద్రమూర్తిని అడిగి తెలుసుకున్నారు. పోస్టల్ బ్యాలెట్‌పై పీవో, ఏపీవోలను పలు ప్రశ్నలువేసి సమాధానాలను తెలుసుకున్నారు. పి.గన్నవరంలో ఏర్పాటు చేసినఫెసిలిటేషన్ సెంటర్‌ను పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. తహసీల్దార్లు, ఏఆర్వోలు ఎస్‌కే హుస్సేన్, జె.విమలకుమారి పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమమే కూటమి భవిష్యత్ కార్యాచరణ




పాతవరంలో జీటలు తీసిన వరిచేల్లో రైతుతో మాట్లాడుతున్న గిడ్డి సత్యనారాయణ, మహిళను ఓటు అభ్యర్థిస్తున్న గిడ్డి సత్యనారాయణ



జనసేనలో చేరుతున్న వారిని ఆహ్వానిస్తున్న గిడ్డి సత్యనారాయణ

పి.గన్నవరం అభ్యర్థి గిడ్డి సత్యనారాయణ

పి.గన్నవరం, మే4: అభివృద్ధి,సంక్షేమమే లక్ష్యంగా కూటమి పార్టీలు పనిచేస్తాయని గిడ్డి సత్యనారాయణ అన్నారు. పోతవరం, ఆర్.ఏనుగుపల్లి గ్రామాల్లో జరిగిన ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంతో పాటు యువతకు బంగారు భవిష్యత్తు కావాలంటే కూటమినే గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. గత ప్రభుత్వం సంక్షేమం పూర్తి స్థాయిలో అమలు చేశామని గొప్పలు చెప్పుకుంటూ.....పేదల నెత్తిన జగన్ ప్రభుత్వం ఆర్థిక భారం మోపిందని దుయ్యబట్టారు. రాబోయేది కూటమి ప్రభుత్వమేనన్నారు. అనంతరం పోతవరం, ఆర్.ఏనుగుపల్లి గ్రామాల్లో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులతో కలిసి ఆయన ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కూటమి అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఎన్నికల ప్రచారంలో నియోజకవర్గ ద్విసభ్యకమిటీ సభ్యులు నామన రాంబాబు, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డొక్కా నాథ్‌బాబు, ఎంపీపీ గనిశెట్టి నాగలక్ష్మి, వైస్ ఎంపీపీ చెల్లిబోయిన గంగాదేవి, బొండాడ నాగమణి, శిరిగినీడి వెంకటేశ్వరరావు, వాసంశెట్టి కుమార్, సాధనాల శ్రీవెంకట సత్యనారాయణ, తోలేటి సత్తిబాబు, మట్టపర్తి వెంకటేశ్వరావు, వాసంశెట్టి రమణ, తెలగారెడ్డి కృష్ణ, కడలి నాగరాజు, పెచ్చెట్టి వెర్రియ్య, నక్కా సత్యనారాయణ, చెరుకూరి గోపాలకృష్ణ, యర్రంశెట్టి సాయిబాబు, ఆదిమూలం సూరయ్యకాపు, నేలపూడి దామోదరం, కడలి శంకరం, చీకట్ల అర్జునరావు, యాండ్ర శ్రీనివాసరావు, పేరాబత్తుల లక్ష్మీనారాయణ, అంబటి కోటేశ్వరావు, కుసుమ నాగేశ్వరావు, శేరు శ్రీనుబాబు, యడ్ల ఏసు, డ్రైవాల రాంబాబు, కోట రాజేందర్ పాల్గొన్నారు.

జనసేనలో చేరిన పలువురు వైసీపీ కార్యకర్తలు

పోతవరంలోని పలు సామాజిక వర్గాలకు చెందిన పలువురు వైసీపీ కార్యకర్తలు, తటస్తులు స్థానిక జనసేన పార్టీ నాయకుల ఆధ్వర్యంలో జనసేనలో చేరారు. గిడ్డి సత్యనారాయణ వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

కుట్రదారుల నుంచి ప్రజలను రక్షించేందుకే కూటమి




చిందాడగరువులో ఆనందరావుకు హారతులిస్తున్న మహిళలు, తాండవపల్లిలో ఓట్లు అభ్యర్థిస్తున్న ఆనందరావు



ఇంటింటా ప్రచారంలో జనసేన, బీజేపీ నాయకులతో ఆనందరావు

అమలాపురం అసెంబ్లీ అభ్యర్థి ఆనందరావు

అమలాపురం రూరల్, మే 4: కుట్రదారుల నుంచి ప్రజలను రక్షించేందుకే కూటమిగా వస్తున్నామని టీడీపీ అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి అయితాబత్తుల ఆనందరావు పేర్కొన్నారు. మీ పిల్లల భవిష్యత్తుకు మాది హామీ అన్నారు. చంద్రబాబు అధికారంలోకి రాగానే తొలి సంతకం మెగా డీఎస్సీపై పెట్టడంతో పాటు ఐదేళ్లలో 20లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించినట్లు ఆయన వివరించారు. శనివారం మండల పరిధిలోని వన్నెచింతలపూడి, చిందాడగరువు, తాండవపల్లి గ్రామాల్లో ఆనందరావు కూటమికి చెందిన బీజేపీ, జనసేన శ్రేణులతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. వన్నెచింతలపూడిలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించి ప్రచారం ప్రారంభించారు. ఆయా గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. పలుచోట్ల మహిళలు హారతులిచ్చి స్వాగతం పలికారు. యువకులు అధిక సంఖ్యలో ఇంటింటా ప్రచారంలో పాల్గొన్నారు. వన్నెచింతలపూడిలో సర్పంచ్ నక్కా రాజారత్ననాగవాణికృష్ణ, గ్రామ కమిటీ అధ్యక్షుడు నడింపల్లి అర్జునవర్మ, నాయకులు నడింపల్లి రామరాజు, భూపతిరాజు త్రిమూర్తులురాజు, నడింపల్లి వెంకటపతిరాజు, దంతులూరి వాసురాజు, కూటమి నాయకులు జలదాని బాబి, యర్రంశెట్టి చక్రవర్తి, బుచ్చిరాజు, పాలాటి బాలయోగి పాల్గొన్నారు. చిందాడగరువు, తాండవపల్లి గ్రామాల్లో నిర్వహించిన ప్రచారంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పెచ్చెట్టి చంద్రమౌళి, మాజీ ఎంపీపీ బొర్రా ఈశ్వరరావు, ఎంపీటీసీ మోటూరి కనకదుర్గ, వెంకటేశ్వరరావు, లింగోలు పండు, ఇసుకపట్ల రఘుబాబు, మాదిరెడ్డి వెంకట్రావు, అరవ గౌతమిపూర్ణచంద్రరావు, ముత్తాబత్తుల వెంకటరమణ, కైరం సత్తిబాబు, కైరం రాము, నంద్యాల దొరబాబు, పరమట శరత్‌బాబు, రంకిరెడ్డి శ్రీను తదితరులు పాల్గొన్నారు. ఆయా గ్రామాల్లో పలువురు టీడీపీలో చేరగా వారికి పార్టీ కండువాలు కప్పి ఆనందరావు ఆహ్వానించారు. కోడూరుపాడుకు చెందిన పలువురు మండలశాఖ అధ్యక్షుడు దెందుకూరి సత్తిబాబురాజు ఆధ్వర్యంలో వైసీపీని వీడి టీడీపీలో చేరగా వారికి ఆనందరావు కండువాలు కపిప పార్టీలోకి ఆహ్వానించారు.

వాడపల్లి ఆలయం భక్తులతో కిటకిట

ఆత్రేయపురం, మే4: వాడపల్లికి శనివారం భక్తులు పోటెత్తారు. వేకుమజామునే సుప్రభాతసేవ, ఐశ్వర్యలక్ష్మీ హోమం, బాలభోగంలను శాస్త్రోక్తంగా నిర్వహించిశ్రీవేంకటేశ్వరస్వామిని వివిధ రకాలపుష్పాలతో అలంకరించారు. వివిధసేవల ద్వారా ఒక్కరోజు ఆదాయం రూ.33.08లక్షలు లభించినట్లు ఉపకమిషనరు, ఈవో భూపతిరాజు కిషోర్‌కుమార్ తెలిపారు.

బాలబాలాజీ సన్నిధిలో వెంకటేశ్వరస్వామి వ్రతం

మామిడికుదురు, మే 4: అప్పనపల్లి బాలబాబాలాజీ సన్నిధిలో వెంకటేశ్వరస్వామి వ్రతాన్ని శనివారం వైభవంగా నిర్వహించారు. పలువురు భక్త దంపతులు పాల్గొని వేదమంత్రాలు, మంగళవాయిద్యాల నడుమ వెంకటేశ్వరస్వామి వ్రతాన్ని ఆచరించారు. వివిధఆర్జిత సేవల ద్వారా రూ.2,61,766 ఆదాయంగా వచ్చిందని ఏసీ జి.మాధవి తెలిపారు.

టీడీపీలో చేరిక

అల్లవరం, మే 4: అల్లవరం వీరన్నమెరక, మొగళ్లమూరు ప్రాంతాలకు చెందిన పలువురు వైసీపీని వీడి టీడీపీలో చేరారు. వారికి అమలాపురం అసెంబ్లీ కూటమి అభ్యర్థి అయితాబత్తుల ఆనందరావు కండువాలుకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. టీడీపీ మండల శాఖ అధ్యక్షుడు దెందుకూరి సత్తిబాబురాజు, గుబ్బల రాంప్రసాద్, కేవీ, అల్లూరి గోపాలకృష్ణంరాజు, అల్లు సత్తిబాబు పాల్గొన్నారు. బోడసకుర్రులో టీడీపీ, బీజేపీ కూటమి నాయకులు అడపా శ్రీనివాసరావు, ముయ్యల గణపతి, అరవా చంటి, ఓలేటి పరమేశ్వరరావు తదితరులు కూటమి అభ్యర్థులు హరీష్‌మాధుర్, ఆనందరావులను గెలిపించాలంటూ ఇంటింటా ప్రచారం చేశారు.

గోదావరి నదిలో జారిపడి యువకుడి మృతి

కపిలేశ్వరపురం, మే4: గోదావరి నదిలో జారిపడి యువకుడు మృతి చెందాడు. కోరుమిల్లి శివారు చినకోరుమిల్లికి చెందిన వింటి లోకేష్(20) గౌతమిగోదావరి నదిలో దిగి ప్రమాదవశాత్తు జారిపడి మృతిచెందాడు. లోకేష్ కూరగాయలు అమ్ముకుంటూ జీవనం సాగిస్తున్నాడు. తండ్రి రాంబాబు వివాహితులైన ఇద్దరు కుమార్తెలు, అవివాహిత కవలలు (కుమారులు) ఉన్నారు. వీరిలో లోకేష్ మృతిచెందాడు. అంగర ఎస్‌ఐ పరదేశి కేసు దర్యాప్తు చేస్తున్నాడు.

శనేశ్వర ఆలయానికి పోటెత్తిన భక్తులు

స్వామివారి ఒక్కరోజు ఆదాయం రూ.2.06 లక్షలు

కొత్తపేట, మే 4: మందపల్లి శనేశ్వర (మందేశ్వర) స్వామి ఆలయానికి శనివారం అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. వేకువజాము నుంచే స్వామివారి సర్వదర్శనాలకు, తైలాభిషేకాలకు క్యూ కట్టారు. ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక పూజలు చేశారు. వివిధ సేవల ద్వారా ఒక్కరోజు ఆదాయం రూ.2,06,872 వచ్చినట్లు ఆలయ సహాయ కమిషనరు, ఈవో కె.విజయలక్ష్మి తెలిపారు.

టి.కొత్తపల్లిలో భారీ చోరీ

ఐ.పోలవరం, మే 4: టికొత్తపల్లిలో శుక్రవారం అర్ధరాత్రి భారీ చోరీ జరిగింది. ఉద్దిశ వెంకటేశ్వరరావు ఇంటి ఆరుబయట నిద్రిపోగా ఇంటి వెనుక తలుపులను దుండగులు బద్దలుగొట్టి ఇంటిలోకి ప్రవేశించారు. 12కాసుల బంగారు ఆభరణాలు, రూ.20వేలు నగదు అపహరించారు. ఎస్‌ఐ బానుప్రసాద్ చోరీ జరిగిన ప్రదేశాన్ని శనివారం పరిశీలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీది తటస్థవైఖరి

ద్రాక్షారామ, మే 4: సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రామచంద్రపురం నియోజకవర్గ ఎన్నికల్లో పోటీచేయడం లేదని, ఏ పార్టీకి మద్దతు ప్రకటించడంలేదని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు తెలిపారు. శనివారం వెంకటాయపాలెం శివారు వీరేశగుళ్ల కాలనీలో సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకుడు చీకట్ల వెంకటేశ్వరరావు, ఏఐకేఎంఎస్ నాయకుడు వెంటపల్లి భీమశంకరం తదితరులు ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడారు.

శెట్టిబలిజ ఆత్మీయ సమావేశానికి తరలిరావాలి

అంబాజీపేట,మే4:రాజమహేంద్రవరం జేకేగార్డెన్స్ సమీపంలో రాష్ట్ర కన్వీనర్ కుడుపూడి సత్తిబాబు ఆధ్వర్యంలో నిర్వహించే ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా టీడీపీ,జనసేన, బీజేపీ శెట్టిబలిజ, గౌడ ఆత్మీయ సమావేశానికి అధిక సంఖ్యలో తరలిరావాలనిటీడీపీ శెట్టిబలిజసాధికారత జిల్లా కన్వీనర్ దాసరి వీరవెంకట తసత్యనారాయణ కోరారు.

దేవగుప్తం సొసైటీకి ప్రశంసలు

అల్లవరం, మే4: క్షేత్రస్థాయిలో పంట పొలాలకు డ్రోన్ వినియోగిస్తున్న దేవగుప్తం సొసైటీకి కేంద్ర సహకార మంత్రిత్వ శాఖ కితాబు ఇచ్చింది. సొసైటీ సేవలను కేంద్ర సహకార మంత్రిత్వ శాఖ తెలుగు రాష్ట్రాల సమన్వయ కర్త (ఎస్సీసీటీ) డాక్టర్ ఎల్ఎన్ శ్రీనివాస్ కొనియాడారు. డ్రోన్ టెక్నాలజీతో ఉభయ తెలుగు రాష్ట్రాల్లోని సొసైటీలకు ఆదర్శంగా నిలిచిందన్నారు.సొసైటీ చైర్మన్ జిన్నూరి రామారావు (బాబి), సిబ్బంది సేవలను ప్రశంసించారు.

- గోగన్నమఠం గ్రామస్తుల ఆందోళన
- సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లినా పట్టించుకోవడం లేదని ఆవేదన

తాగునీటి కోసం అల్లాడుతున్న గోగన్నమఠం



తాగునీటి కోసం ట్యాంకు వద్ద నిరసన తెలుపుతున్న గ్రామస్తులు

మామిడికుదురు, మే 4: తాగునీటి కోసం గోగన్నమఠం గ్రామం అల్లాడుతోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇరవై రోజులుగా తాగునీరు లేక అనేక ఇబ్బందులు పడుతున్నామని పేర్కొంటూ శనివారం గ్రామస్తులు గ్రామంలోని వాటరు ట్యాంకు వద్ద నిరసన తెలిపారు. స్థానిక సర్పంచ్ భర్త అల్లు సురేష్‌తో పాటు కొందరు ట్యాంకుపైకి ఎక్కి సమస్య పరిష్కరించే వరకు నిరసన కొనసాగిస్తామని అల్టిమేటం ఇచ్చారు. తాగునీటి ఇబ్బందుల గురించి సంబంధిత అధికారులకు తెలియజేసినా పట్టించుకోలేదని ఆందోళన వ్యక్తం చేశారు. సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లినా సమస్య పరిష్కారం కాలేదన్నారు. గ్రామంలో ప్రజంతా ఈపైపులైను ద్వారా వచ్చే ఆర్‌డబ్ల్యుఎస్ తాగునీటినే ఉపయోగిస్తారని వెంటనే ప్రజలకు అవసరమైన తాగునీటిని అందించాలని డిమాండ్ చేశారు.

మల్లాడిని కలిసిన మల్లాడి

యానాం, మే 4: కాట్రేనికోనకు చెందిన కృష్ణారావు మల్లాడి ముమ్మిడివరం నియోజకవర్గం నుంచి తెలుగు నవ గర్జన పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నాడు. ఎన్నికల ప్రచారంలో భాగంగా యానాం వచ్చిన అసెంబ్లీ అభ్యర్థి మల్లాడి శనివారం పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావును మర్యాదపూర్వకంగా కలిసారు. అభ్యర్థి మల్లాడిని కృష్ణారావు పుష్పగుచ్చం శాలువాలతో సత్కరించారు. అనంతరం ఎన్నికలకు సంబంధించి వారు పలు అంశాలపై చర్చించారు.

శిక్షణ శిబిరాన్ని పరిశీలించిన జనరల్ అబ్జర్వర్

కొత్తపేట, మే 4: కొత్తపేటలోని జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో పీవో, ఏపీవోల శిక్షణ శిబిరాన్ని ఎన్నికల సాధారణ పరిశీలకుడు పరదీప్‌కుమార్ శనివారం పరిశీలించారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. ప్రతి ఒక్కరూ తమ సందేహాలను నివృత్తి చేసుకోవాలన్నారు. ఎన్నికల విధులు సక్రమంగా నిర్వర్తించాలని కోరారు. కొత్తపేట ఆర్డీవో, ఆర్వో జీవీవీ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

అసమర్థ పాలనతో రాష్ట్రానికి అధోగతి





ముమ్మిడివరం 20వ వార్డులో ప్రచారంలో దాట్ల సుబ్బరాజు, రాణేలంకలో వృద్ధురాలితో దాట్ల సుబ్బరాజు, వైసీపీకి చెందిన గుద్దటి రాంబాబుకు పార్టీ కండువా కప్పి ఆహ్వానిస్తున్న దాట్ల సుబ్బరాజు




రాణేలంక బలుసులమ్మ గుడి వద్ద మహిళలకు పార్టీ కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న దాట్ల సుబ్బరాజు, గేదెల్లంకలో బుచ్చిబాబుకు హారతులతో మహిళల స్వాగతం

ముమ్మిడివరం కూటమి అభ్యర్థి దాట్ల సుబ్బరాజు

ముమ్మిడివరం, మే 4: అసమర్థ పాలనతో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అధోగతి పాలు చేసిన వైసీపీ ప్రభుత్వానికి రానున్న ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని కూటమి అభ్యర్థి దాట్ల సుబ్బరాజు పేర్కొన్నారు. గేదెల్లంక, కొమానపల్లి, అన్నంపల్లి, నగర పంచాయతీ పరిధిలోని 20వ వార్డులో శనివారం తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీల నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రాష్ట్రంలో యువతకు ఉపాధి కల్పన, సంపదను సృష్టించాలన్నా విజన్ ఉన్న చంద్రబాబుతోనే సాధ్యమవుతుందన్నారు. ఒక్క అవకాశం ఇవ్వండంటూ అధికారంలోకి వచ్చిన జగన్మోహన్‌రెడ్డి విధ్వంసం సృష్టించి రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారన్నారు. కేవలం సంక్షేమ పథకాలను ఎరగా చూపుతూ రాష్ట్ర సంపదను దోచుకున్నారన్నారు. కూటమి ప్రభుత్వం ద్వారానే రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం సాధ్యమవుతుందన్నారు. తాను ఎమ్మెల్యేగా పనిచేసిన ఐదేళ్లలో ముమ్మిడివరం నియోజకవర్గంలో రూ.1800కోట్లతో ఎన్నో అభివృద్ధి పనులు చేశామన్నారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో అభివృద్ధిని పూర్తిగా విస్మరించి వ్యక్తిగత ప్రయోజనాలకే ప్రాకులాడారన్నారు. ఆయా గ్రామాల్లోను, నగర పంచాయతీ వార్డుల్లోను తాగునీరు, ఇంటర్నల్ రోడ్ల నిర్మాణం, డ్రైనేజీ వంటి సౌకర్యాల కల్పనకు కృషిచేస్తానన్నారు. సూపర్-6 పథకాలను ప్రజలకు వివరించి ఆయన ఓట్లు అభ్యర్థించారు. పలు చోట్ల మహిళలు, పూలమాలలు, మంగళ హారతులతో స్వాగతం పలికారు. గేదెల్లంకలో వైసీపీకి చెందిన గుద్దటి రాంబాబు టీడీపీలో చేరగా కండువాకప్పి ఆహ్వానించారు. రాణేలంకలో బొక్కా సత్తిబాబు ఆధ్వర్యంలో పలువురు మహిళలు టీడీపీలో చేరగా వారికి కండువాకప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చెల్లి వివేకానంద, గుత్తుల సాయి, చెల్లి అశోక్, గొలకోటి దొరబాబు, తాడి నరసింహారావు, పొద్దోకు నారాయణరావు, పొత్తూరి విజయభాస్కరవర్మ, అర్థాని శ్రీనివాసరావు, దాట్ల పృథ్విరాజ్, దాట్ల బాబు, గుద్దటి జమి, వేగిరౌతు రాజబాబు, చిక్కాల అంజిబాబు, ములపర్తి బాలకృష్ణ, గొల్లపల్లి గోపి, దివి మహాలక్ష్మి, కట్టా సత్తిబాబు, కుంచనపల్లి నారాయణ, అడబాల సతీష్, విళ్ల వీరాస్వామినాయుడు, లోకినీడి వెంకటేశ్వరరావు, నడింపల్లి శ్రీనివాసరావు, యాళ్ల ఉదయ్, కాశి మూర్తి, వాసంశెట్టి అమ్మాజీ, గుద్దటి వీరాస్వామినాయుడు, కుంచనపల్లి వెంకన్నబాబు, కోలా సత్తిబాబు, ముమ్మిడివరపు వరలక్ష్మి, సత్తి నూకరాజు, కాశి లాజర్, బొక్కా రుక్మిణి, కుడుపూడి మల్లీశ్వరి, పెదపూడి రుక్మిణి, జంపన రాము, కుంచనపల్లి జగన్నాథం, కుంచనపల్లి సురేష్, యాళ్ల ఉదయ్, ఎం.వరలక్ష్మి పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వంతోనే అన్నివర్గాలకు మేలు: సుభాష్





కాజులూరు: సుభాష్‌కు తిలకం దిద్దుతున్న మహిళ, ప్రచారంలో ప్రజలకు అభివాదం చేస్తున్న సుభాష్, మహిళకు నమస్కరించి ఓటు అభ్యర్థిస్తున్న సుభాష్

కాజులూరు, మే 4: టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ప్రభుత్వంతోనే అన్నివర్గాలకు మేలు జరుగుతుందని రామచంద్రపురం కూటమి అభ్యర్థి వాసంశెట్టి సుభాష్ అన్నారు. శనివారం కాజులూరు మండలం పల్లిపాలెం, నామవానిపాలెం గ్రామాల్లో ఎంపీ అభ్యర్థి హరీష్‌మాధుర్‌తో కలిసి సుభాష్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఏరాష్ట్రంలోను లేని ల్యాండ్ టైట్లింగ్ చట్టాన్ని రాష్ట్రంలో అమలుచేసి ప్రజల భూములకు రక్షణ లేకుండా చేసిన ఘనత జగన్‌కే దక్కుతుందన్నారు. ప్రజల భూములకు, ఆస్తులకు రక్షణతో పాటు రాష్ట్రాభివృద్ధి కోసం చంద్రబాబును ముఖ్యమంత్రిని చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వైసీపీ అరాచక పాలనకు మరో పది రోజుల్లో ముగింపు పలికేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని అన్నారు.టీడీపీ సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. టీడీపీ ఎంపీ అభ్యర్థి హరీష్, తనకు తనకు సైకిల్ గుర్తుపై ఓట్లు వేయాలని అభ్యర్థించారు. నియోజకవర్గంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఆయన వెంట నాయకులు మోపూరి శ్రీనివాస్‌కిరణ్, మోపూరి వెంకటేశ్వరరావు, టేకుమూడి లక్ష్మణరావు, ధూళిపూడి వెంకటరమణ, ఎం.సూర్యనారాయణ, జక్కల ప్రసాద్‌బాబు, ఎం.భైరవమూర్తి, బి.వేణుగోపాలం పాల్గొన్నారు.



కాజులూరు: సుభాష్‌ను సత్కరించిన దృశ్యం



రామచంద్రపురంలో భర్త సుభాష్‌కు మద్దతుగా సునీత ప్రచారం

కూటమి గెలుపుతోనే రాష్ట్ర అభివృద్ధి

రామచంద్రపురం, మే 4: టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి గెలుపుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యపడుతుందని కూటమి అభ్యర్థి వాసంశెట్టి సుభాస్ సతీమణి లక్ష్మీ సునీత అన్నారు. శనివారం పట్టణంలో 13,14వార్డుల్లో లక్ష్మీ సునీత ఎన్నికల ప్రచారం నిర్వహించారు. 13న జరిగే ఎన్నికల్లో టీడీపీఅభ్యర్థిగా పోటీచేస్తున్న తన భర్త సుభాష్‌కు సైకిల్ గుర్తుపై ఓటేసి గెలిపించాలని ఓటర్లను సునీత అభ్యర్థించారు. టీడీపీ నాయకుడు అక్కల రాగూర్, కొసనా శ్రీనివాసరావు, జాస్తి విజయలక్ష్మీ, బీజేపీ నాయకుడు కొట్టువాడ హరిబాబు, నారపురెడ్డి బలరాం, మాజీ కౌన్సిలరు దంగేటి గౌరీశంకర్ పాల్గొన్నారు.

వచ్చేది కూటమి ప్రజా ప్రభుత్వమే: బండారు




కొత్తపేట: గంటిలో బండారుకు వరి కంకుల దండతో స్వాగతం పలికిన రైతులు, బండారుకు హారతి ఇస్తున్న మహిళలు



ఆత్రేయపురం: వాడపల్లిలో వైసీపీ నుంచి టీడీపీలో చేరిన వారితో బండారు

కొత్తపేట, మే 4: వైసీపీ అరాచక పాలన అంతమై వచ్చేది టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి ప్రజా ప్రభుత్వమేనని కొత్తపేట అసెంబ్లీ కూటమి అభ్యర్థి బండారు సత్యానందరావు అన్నారు. శనివారం ఆయన మండలంలోని గంటి, పలివెల శివారు పూజారిపాలెంల్లో ప్రజాగళం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తొలుత ఆలయంలో ప్రత్యేక పూజలుచేసి అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పెద్ద ఎత్తున ప్రజలు, మహిళలు నీరాజనం ఇచ్చారు. మేని ఫెస్టోలో రైతులకు రూ.20వేలు ఆర్థిక సాయం ప్రకటించడంపై హర్షం వ్యక్తం చేస్తూ రైతులు వరి కంకుల దండతో సత్యానందరావును ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ పాలనలో అన్ని వర్గాలకు అన్యాయం జరిగిందన్నారు. ఆ పార్టీ నేతలు అరాచకాలకు పాల్పడుతూ దౌర్జన్యాలతో పాలన సాగించారని, దీంతో విరక్తి చెందిన ప్రజలు కూటమి ప్రభుత్వం కోసం ఎదురుచూస్తున్నారన్నారు. ప్రజలు బ్రహ్మరథం పట్టడమే ఇందుకు నిదర్శనమన్నారు. అన్నివర్గాల సంక్షేమానికి కట్టుబడి పనిచేయడంతో పాటు నియోజకవర్గంలో మౌలిక వసతులు కల్పించడానికి కృషిచేస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా హరీష్ మాధుర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.

వైసీపీ నుంచి టీడీపీలో చేరిక

ఆత్రేయపురం, మే4: వాడపల్లికి చెందిన యేపుగంటి పెదకాపు, రాంబాబు నాయకత్వంలో యేపుగంటి సత్తిబాబు, శ్రీను, వెంకట్, కార్తీక్, శేషగిరి, ఈశ్వర్, వెంకటరమణ శుక్రవారం వైసీపీ నుంచి టీడీపీలో చేరారు. కూటమి అభ్యర్థి బండారు సత్యానందరావు వారికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానిం చారు. ఆత్రేయపురంలో టీడీపీ మండల శాఖ అధ్యక్షుడు ముదునూరి వెంకట్రాజు ఆధ్వర్యంలో వైసీపీకి చెందిన 50మంది కార్యకర్తలు టీడీపీలో చేరారు. వారికి యువనేత బండారు సంజీవ్ పార్టీ కండువాలుకప్పి స్వాగతం పలికారు.

ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాటు

ముమ్మిడివరం, మే 4: ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులు, ఇతర సిబ్బంది తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు పోస్టల్ బ్యాలెట్ సదుపాయం కల్పించినట్లు రిటర్నింగ్ అధికారి వి.మదన్‌మోహనరావు తెలిపారు. ముమ్మిడివరం నియోజకవర్గంలో ఓటు హక్కు కలిగి ఉన్నవారు ఈనెల5, 6, 7 తేదీల్లో జడ్పీ బాలికల హైస్కూలులో ఏర్పాటుచేసిన ఫెలిసిటేషన్ సెంటర్‌లో ఓటు హక్కును వినియోగించుకోవచ్చన్నారు. ఇతర జిల్లాల ఓటు హక్కు కలిగిన సిబ్బంది జిల్లా కేంద్రమైన అమలాపురంలోని కలెక్టర్ కార్యాలయంలో 7, 8 తేదీల్లో ఫెసిలిటేషన్ సెంటర్‌లో ఓటు హక్కు వినియోగించుకోవచ్చన్నారు. ఓటు హక్కు వినియోగించుకునే వారికి జిల్లా కలెక్టర్ ప్రత్యేక క్యాజువల్ లీవు సదుపాయం కల్పించినట్లు ఆయన తెలిపారు.

జడ్పీ హైస్కూల్‌లో ఫెసిలిటేషన్ కేంద్రం

పి.గన్నవరం, మే 4: పి.గన్నవరం జడ్పీ హైస్కూల్లో పోస్టల్ బ్యాలెట్ ఓటర్లకు కొరకు 8పోలింగ్ బూత్‌లతో ఫెసిలిటేషన్ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి ఎ.శ్రీరామచంద్రమూర్తి తెలిపారు. ఏనియోజకవర్గానికి చెందిన ఓటర్లు ఆ నియోజకవర్గంలోనే ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఈనెల5నుంచి7వరకు పీవో, ఏపీవో, ఓపీవోలు, 6నుంచి 7వరకు డ్రైవర్స్, క్లీనర్స్, వీడియో గ్రాఫర్స్, పోలీసు అధికారులు, అత్యవసర సర్వీసుల విభాగం వారు పోస్టల్ బ్యాలెట్ ఓటును ఉదయం 7నుంచి సాయంత్రం 6గంటల వరకు వినియోగించవచ్చన్నారు.

ఉపాధి కూలీ మృతి

ఉప్పలగుప్తం, మే 4: టి.చల్లపల్లిలో ఉపాధి కూలీ చిరుకూరి సాహెబ్ (68) శనివారం ఉదయం మృతి చెందినట్టు ఏపీవో రాజామణి తెలిపారు. పనులు చేస్తూ ఆకస్మికంగా మృతి చెందాడని చెప్పారు.

టీడీపీలోకి పెద్దిరెడ్డి

అంబాజీపేట, ఏప్రిల్ 4: ఇసుకపూడి మాజీ సర్పంచ్, సొసైటీ మాజీ అధ్యక్షుడు పెద్దిరెడ్డి వెంకటేశ్వరరావు టీడీపీలో చేరారు. కాకినాడలో టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు సమక్షంలో వైసీపీని వీడి టీడీపీ కండువా వేసుకున్నారు. పి.గన్నవరం నియోజకవర్గ సహ కన్వీనర్ నామన రాంబాబు, జనసేన జిల్లా ఉపాధ్యక్షుడు శిరిగినీడి వెంకటేశ్వరరావు, టీడీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చిన్నం బాలవిజయరావు, వాసంశెట్టి చినబాబు, సర్పంచ్ జల్లి బాలరాజు పాల్గొన్నారు.

టీడీపీలో చేరికలు

రావులపాలెం, మే 4: రావులపాలేనికి చెందిన కొప్పిశెట్టి వెంకన్న, కురుసా సత్యనారాయణ, ఆకుల శ్రీను, ధర్నాల శంకర్, గుత్తుల రాజయ్య, కుడుపూడి పెదసత్యనారాయణ, సయ్యద్ మహబూబ్‌వలీతో పాటు పలువురు శుక్రవారం టీడీపీలో చేరారు. వారికి తెలుగు యువత జిల్లా అధ్యక్షుడు చిలువూరి సతీష్‌రాజు, టీడీపీ మండల శాఖ అధ్యక్షుడు గుత్తుల పట్టాభిరామారావు, పడాల బుల్లికొండారెడ్డి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు.